
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 11-11- 2026 సంపుటి : 6 సంచిక : 264 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

పవన్ కళ్యాణ్‌ను కలిసిన విజయవాడ

మేయర్ వంగవీటి రాధాకృష్ణ



మంగళగిరి, భీమోదయం: మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను విజయవాడ మేయర్‌గా ఎన్నికైన వంగవీటి రాధాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయంలో రాధాకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన పవన్ కళ్యాణ్‌కు రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదల సొంతింటి కలను సాకారం చేసిన

ఇందిరమ్మ ఇళ్ల పథకం

- రేవంత్ సర్కార్ సంక్షేమ పాలనపై రాహుల్ గాంధీ ప్రశంసలు
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందంపై రాహుల్ హర్షం
- షాద్‌నగర్‌లో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు
- పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపిన ఇందిరమ్మ ఇళ్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. సన్న బియ్యం పంపిణీకి ప్రశంసలు
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రాహుల్ సంతృప్తి



2లో

విస్తరిస్తున్న కొత్త

కొవిడ్ వేరియంట్



- పలు దేశాల్లో పీజే.2.1 వ్యాప్తి
- పలు దేశాలకు విస్తరిస్తున్న పీజే.2.1 వేరియంట్
- ఉత్తర అమెరికా నుంచి ఆసియా వరకు కొత్త వేరియంట్ వ్యాప్తి
- వైరస్ జన్యుమార్పులపై పరిశోధకుల అధ్యయనం
- మానవ కణాల్లోకి ప్రవేశించే సామర్థ్యంపై పరిశీలన
- కొత్త వేరియంట్‌పై ప్రాథమిక నివేదికలో కీలక అంశాలు
- కొత్త వేరియంట్ ప్రత్యేక లక్షణాలపై స్పష్టత కరువు
- జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం
- లక్షణాలతోనే వైరస్‌ను నిర్ధారించలేమన్న డబ్ల్యూహెచ్‌వో

న్యూఢిల్లీ : కొవిడ్-19 కొత్త వేరియంట్ పీజే.2.1 అనేక దేశాలకు విస్తరించింది. దీనిని మొదట ఈ ఏడాది మే నెలలో కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లో గుర్తించారు. ఇది ఉత్తర అమెరికా, యూరోప్, ఆసియా, ఓషియానియాలలో పెరుగుతుండటంతో పరిశోధకులు దీని జన్యుపరమైన మార్పులు, మానవ కణాల్లో చేరే సామర్థ్యం గురించి పరీక్షిస్తున్నారు. గత నెలలో 'ఇన్ఫెక్షన్' జర్నల్‌లో ప్రచురితమైన ప్రాథమిక నివేదిక ప్రకారం, మానవ కణాల్లోకి

మిగతా 2లో

కృష్ణా జలాలపై తెలంగాణ హక్కుల కోసం గట్టిపట్టు

- కృష్ణా జలాలపై న్యాయపోరాటం
- ఏపీ కేసును సమర్థంగా ఎదుర్కోవాలని సీఎం ఆదేశం
- తెలంగాణ వాటా కోసం న్యాయ నిపుణులతో సమాలోచనలు
- కాళేశ్వరం అదనపు టీఎంసీపై దృష్టి
- కేంద్ర జల సంఘం అనుమతులు పొందాలని సూచన
- సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని ఆదేశం
- డిండి, అచ్చంపేటకు నీటి తరలింపు
- 0.6 టీఎంసీల నీటి సరఫరాకు ప్రణాళిక
- కొత్త టెక్నాలజీపై అధ్యయనం చేయాలని సూచన
- న్యాయవాది వైద్యనాథన్‌కు అభినందన
- మియాపూర్ భూముల కేసులో కీలక పాత్ర
- అదే స్ఫూర్తితో కృష్ణా జలాల కేసులోనూ వాదనలు

ఏపీతో వివాదమున్న అన్ని అంశాలపై పక్కా ఆధారాలు సిద్ధం చేయండి
సుప్రీంకోర్టు, కృష్ణా ట్రైబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపించాలి
అధికారులకు సీఎం రేవంత్ నిర్దేశం
డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలని సూచన
కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల్లో గ్రత్తగా వ్యవహరించాలని ఆదేశం

మిగతా 2లో



హైదరాబాద్, **అభ్యుదయం**కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు న్యాయమైన వాటాను సాధించాలని.. ఇందుకోసం సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రాల వారీగా నీటి పంపిణీపై సెక్షన్-3ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఏపీ దాఖలు చేసిన కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించాలని సూచించారు. ఏపీతో వివాదం ఉన్న అన్ని అంశాలపై అవసరమైన పక్కా ఆధారాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ నెల 18 నుంచి ట్రైబ్యునల్‌లో కృష్ణా జలాల పంపిణీపై విచారణ జరుగుతున్నందున తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాలని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పిదం చోటుచేసుకోకుండా ముందుకెళ్లాలని సూచించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మంగళవారం నీటిపారుదల



82,720 గ్రామాల్లో భూముల సర్వే

- రాష్ట్రవ్యాప్తంగా 2,720 గ్రామాల్లో భూసర్వే
- తొలి దశలో 32 జిల్లాల్లో గ్రామాల ఎంపిక
- 1,000 గ్రామాల్లో పూర్తయిన రీసర్వే ప్రక్రియ
- 416 గ్రామాల్లో సర్వే పనులు పూర్తి
- నక్షాలు లేని గ్రామాల్లోనూ భూముల సర్వే

2లో

- కాంగ్రెస్ మ్యానిఫెస్టో వంచనకు ఈ నెల 17తో మూడేండ్లు
- సీపీఎస్ రద్దు కోరుతూ సామూహిక సెలవు
- అదేరోజున సీపీఎస్ఈయూ ధర్మదీక్ష సభ
- ఇప్పటికే సెలవు కోసం వేలాదిగా దరఖాస్తులు
- పాత పెన్షన్ అమలు చేయాలన్నదే డిమాండ్
- సీపీఎస్ రద్దు హామీకి ఎగనామం పెట్టినకాంగ్రెస్
- పలు రాష్ట్రాల్లో రద్దు.. ఇక్కడ ఆచరణ శూన్యం

ఓపీఎస్ పునరుద్ధరణ కోసం ఉద్యోగుల సమరశంఖం

ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సెలవులు
2.2 లక్షల మంది ఉద్యోగులు సెలవులకు సిద్ధం
హామీ ఇచ్చి మూడేండ్లయినా అమలుకాని వాగ్దానం
అధ్యయన కమిటీ ఏర్పాటులోనూ సర్కార్ జాప్యం
ధర్మదీక్ష సభతో ప్రభుత్వంపై ఒత్తిడి
ఇతర రాష్ట్రాల్లో రద్దు.. తెలంగాణలో ఎందుకు వెనుకడుగు?



హైదరాబాద్, **అభ్యుదయం** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పింఛన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించాలన్న ప్రధాన డిమాండ్‌తో సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ మరో ఉద్యమానికి సిద్ధమైంది. సర్కార్‌పై ఒత్తిడి పెంచేందుకు ప్రత్యక్ష పోరుకు సమాయత్తమైంది. ఈ నెల 17న మూకుమ్మడిగా సామూహిక సెలవులు పెట్టాలని ఉద్యోగులకు పిలుపునిచ్చింది. అదేరోజు హైదరాబాద్‌లో ధర్మదీక్ష సభను నిర్వహిస్తామని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీపీఎస్ఈయూ) నేతలు ప్రకటించారు. ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులు సెలవు కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో 2.6 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు ఉన్నారు. అత్యవసర సేవలైన హెల్త్, పోలీసు ఉద్యోగులను

మిగతా 2లో

ఎస్సి యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పన



2లో

-ఫిమేల్ నర్సింగ్ విద్యార్థులకు ఉచిత నైపుణ్య శిక్షణ
-శిక్షణ అనంతరం ఇజ్రాయెల్ లో నెలకు రూ.2 లక్షల వేతనంతో ఉపాధి కల్పన
-మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ఏపీ నిరుద్యోగులకు శుభవార్త..

720 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

గ్రూప్-2లో 471
ఎగ్జిక్యూటివ్.. 249 నాన్
ఎగ్జిక్యూటివ్ పోస్టులు
నేటి నుంచే ఆన్‌లైన్
దరఖాస్తుల స్వీకరణ
ప్రారంభం
డిసెంబర్ 11 దరఖాస్తులకు
చివరి గడువు

2లో

తుఫానులతో దెబ్బతిన్న పంటల నష్టాల నమోదును వేగవంతం చేయాలి

అమరావతి, రాష్ట్రంలో ఇటీవల సంభవించిన ఆర్నాబ్, మురసు తుఫానుల కారణంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లో 10,90,933 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 3,27,843 హెక్టార్లలో (30.05%) పంటనష్టం నమోదైందని, 5,23,136 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 9,78,091 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.2,392.84 కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని అంచనా వేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలో 99.19 శాతం సాగు విస్తీర్ణం దెబ్బతినగా, 94,808 మంది రైతులకు సంబంధించి రూ.348.88 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందన్నారు, ఎస్డీఆర్ఎఫ్ కింద రూ.815.57 కోట్లు, ఎన్డీఆర్ఎఫ్ కింద రూ.714.96 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు. మురసు తుఫాను ప్రభావంతో 9 జిల్లాల్లో 5,62,445 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 1,33,351 హెక్టార్లలో (23.71%) పంటలు దెబ్బతిన్నాయని, 1,86,269 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 3,38,302 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.816.53 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందని అంచనా వేసినట్లు తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రూ.321.64 కోట్లు, ఎన్డీఆర్ఎఫ్ కింద రూ.266.67 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు.

ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లోని 215 మండలాలు, 1,310 గ్రామాల్లో 23,211.48 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 58,990 మంది రైతులు ప్రభావిత మయ్యారని అధికారులు వివరించారు. ఇప్పటివరకు 58,630 మంది రైతులకు సంబంధించిన 23,035.08 హెక్టార్లలో (99.24%) ఎన్యూమరేషన్ పూర్తయిందని, రాష్ట్రస్థాయి నివేదిక ప్రకారం మరో 176.40 హెక్టార్లలో 360 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని తెలిపారు. మొత్తం 15 జిల్లాల్లో 14 జిల్లాలు నూరు శాతం ఎన్యూమరేషన్ పూర్తిచేయగా, కృష్ణా జిల్లాలో 86.67 శాతం పూర్తయిందన్నారు. మురసు తుఫాను ప్రభావంతో 8 జిల్లాల్లోని 106 మండలాలు, 530 గ్రామాల్లో 6,748.52 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 12,586 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు తెలిపారు.



ఇప్పటివరకు 3,392 మంది రైతులకు సంబంధించిన 2,211.73 హెక్టార్లలో (32.77%) మాత్రమే ఎన్యూమరేషన్ పూర్తయిందని, ఇంకా 4,536.79 హెక్టార్లలో 9,194 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని వివరించారు. రెండు తుఫానుల వల్ల జరిగిన నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఇంకా నమోదు చేయాల్సిన పంటల విస్తీర్ణం, రైతుల సంఖ్యను జిల్లాలవారీగా గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

ఎన్యూమరేషన్‌ను త్వరితగతిన పూర్తిచేసి, అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

కృష్ణా జలాలపై తెలంగాణ హక్కుల కోసం గట్టిపట్టు

శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి.. కాళేశ్వరం అదనపు టీఎంసీతో పాటు డిండి ఎత్తిపోతల పథకం, కృష్ణా జలాల కేసులపై న్యాయ నిపుణులు, అధికారులతో సీఎం చర్చించారు.దీనికి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, తెలంగాణ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, ఈఎన్‌సీ (జనరల్) రమ్మ?షబాబు, ఈఎన్‌సీ (ఓఅండ్ఎం) మధుసూదన్‌రావు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివ్ల?తో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అదనపు టీఎంసీ పనుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. కేంద్ర జల వనరుల సంఘం నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందడంతో పాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను వేగిరం చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి సమాంతరంగా కెనాల్ తవ్వి... ఆ కెనాల్ ద్వారా డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలకు 0.6 టీఎంసీల నీటిని అందించే చర్యలను వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఇందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

మీ వల్లే మియాపూర్ భూములు దక్కాయి

మియాపూర్‌లో 500 ఎకరాల భూముల విషయంలో బలమైన వాదనలు వినిపించి.. అవి తెలంగాణ ప్రభుత్వానికి దక్కేలా చేయడంలో కీలక పాత్ర పోషించారని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను సీఎం ఈ సందర్భంగా అభినందించారు. అదే స్ఫూర్తితో కృష్ణా జలాల్లో సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్‌లో వాదనలు వినిపించి.. తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా చూడాలని కోరారు.

ఎస్సీ యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పన

అమరావతి, ఎస్సీ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఇజ్రాయిల్ నర్సింగ్ ట్రైనింగ్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా మంత్రి డా.స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం ఏజెఏవై కార్యక్రమంలో భాగంగా ఏపీ ఎస్సీ కార్పొరేషన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో ఏఎన్ఎం/జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన ఎస్సి మహిళలకు 3 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. విశాఖ, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా తొలి విడతగా 1100 మందికి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ అనంతరం ఇజ్రాయెల్ లో నెలకు రూ.2 లక్షల వేతనంతో ఉపాధి కల్పించనున్నట్టు మంత్రి తెలిపారు. ఇప్పటికే జర్మన్ లాంగ్వేజ్లో 300 మందికి శిక్షణ ఇచ్చామని, వారికి జర్మనీలో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎస్సి, ఎస్టీ నిరుద్యోగ యువతకు గ్రూప్స్ తో పాటు డీఎస్సీ, ఆర్ఆర్ బీ, బ్యాంకింగ్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. డిఎస్సి ఉచిత శిక్షణతో 400 మంది ఉద్యోగాలు సాధించారని మంత్రి అన్నారు. ఎస్సి యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని, పేద ప్రజల తలసరి ఆదాయం పెరిగి రాష్ట్రంలో పేదరికం ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని అందుకనుగుణంగా సాంఘిక సంక్షేమ శాఖ పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎస్సి విద్యార్థులు, నిరుద్యోగ యువతను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తూ అండగా ఉంటోందన్నారు. అర్హులైన వారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని అందిపుచ్చుకుని జీవితంలో స్థిరపడాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ పి. విజయ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. ఎం. నాయక్, గురుకుల పాఠశాలల కార్యదర్శి తేజ్ భరత్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు, ఎస్సి కార్పొరేషన్ జీఎం చెన్నయ్య, అన్ని జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు, నర్సింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

హైటెన్షన్ వైర్లలో చిక్కుకున్న పారాగ్లైడర్ పైలట్.. త్రుటిలో తప్పిన ముప్పు

హైటెన్షన్ వైర్లలో చిక్కుకున్న ఓ రష్యన్ పారాగ్లైడర్ పైలట్ త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. హిమాచల్ ప్రదేశ్‌లో తాజాగా ఈ ఘటన జరిగింది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మండీ జిల్లా బిర్ బిల్లింగ్ పారాగ్లైడింగ్ ప్రదేశం నుంచి పారాషూట్‌తో బయలుదేరిన అలెక్సీ కొంత దూరం వెళ్లాక ఈ ప్రమాదం జరిగింది. అలెక్సీ పారాషూట్ హైటెన్షన్ వైర్లకు చిక్కుకుపోవడంతో ఆయన దాదాపు 150 అడుగుల ఎత్తు నుంచి వేలాడారు.ఆయన వైర్‌లకు చిక్కుకుని కనిపించడంతో తోటి పారాగ్లైడర్ పైలట్లు వెంటనే బిర్ బిల్లింగ్ అసోసియేషన్‌కు సమాచారం అందించారు. ఆ తరువాత అధికారులు కరెంట్ సరఫరాను నిలిపివేశారు. అనంతరం,

రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది సహా పలు బృందాలు రంగంలోకి దిగాయి.
దాదాపు 2.5 గంటల పాటు శ్రమించి అలెక్సీని సిబ్బంది రక్షించారు. 143 అడుగుల క్రేన్ సాయంతో సురక్షితంగా కిందకు చేర్చారు. ఈ క్రమంలో ముందుజాగ్రత్త చర్యగా కింద నేలపై భారీ టార్పాలిన్లు వంటి వాటిని ఏర్పాటు చేశారు. ఒకానొక దశలో ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్‌తో అలెక్సీని రక్షించాలని అనుకున్నారు. అదృష్టవశాత్తూ ఆయన సులువుగా కిందకు దిగడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సహాయక చర్యల్లో రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందంతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ మందుల ధరల తగ్గింపు ప్రయోజనం ప్రతి రోగికీ చేరాలి

తగ్గట్లు రాష్ట్రంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం కార్యదర్శి జి.వీరపాండియన్, ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రులు, మందుల దుకాణాల్లో ఇప్పటికే ఉన్న క్యాన్సర్ మందులను కూడా తగ్గించిన ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మందుల కొరత సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

అవసరాలకు తగ్గట్టే మందుల కొనుగోలు:

క్యాన్సర్ చికిత్స అందించే ఆసుపత్రులు రోగులకు సూచించిన మందులను తగినంతగా అందుబాటులో ఉంచాలని మంత్రి చెప్పారు. ప్రతి ఔషధానికి తగ్గించిన ధరతో కనీసం ఒక కంపెనీ మందు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు తమ అవసరాలకు అనుగుణంగానే మందులను కొనుగోలు చేయాలని సూచించారు. అవసరానికి మించి భారీగా మందులు కొనుగోలు చేసి నిల్వ చేయడం వల్ల ఇతర ఆసుపత్రులు, రోగులకు మందులు అందకుండా పోతాయని పేర్కొన్నారు. మరోవైపు, ఔషధ నియంత్రణ శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు జిల్లాలకు జారీ చేసిన విధివిధానాల్లో తగ్గించిన క్యాన్సర్ మందుల విక్రయాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఆసుపత్రుల మందుల విక్రయ కేంద్రాల్లో, వెబ్‌సైట్లలో తయారీ కంపెనీలు పంపిన సవరించిన ధరల జాబితా (ఫారం--వి)ను ప్రదర్శించాలి. పాత ధర ముద్రించిన మందుల ప్యాకెట్లను తిరిగి పంపాల్సిన అవసరం లేదు. వాటిపై కొత్త ధర ముద్రించాల్సిన అవసరమూ లేదు. అయితే సవరించిన ధర లేదా ప్యాకెట్‌పై ముద్రించిన ధర ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ ధరకు మాత్రమే విక్రయించాలి. ప్రతి మందుకు సంబంధించిన బ్రాండ్ పేరు, బ్యాచ్ సంఖ్య, గరిష్ఠ చిల్లర ధర, వసూలు చేసిన మొత్తం వివరాలతో కూడిన బిల్లును రోగులకు ఇవ్వాలి. ఆసుపత్రుల మందుల విక్రయ కేంద్రాలు, క్యాన్సర్ చికిత్స విభాగాలు, డే కేర్ క్లినిక్‌లలో రోగుల హక్కులు, ఫిర్యాదుల విధానాన్ని తెలుగులో, ఆంగ్లంలో ప్రదర్శించాలి.

ఆసుపత్రుల తనిఖీలు:ప్రతి ఔషధ తనిఖీ అధికారి తన పరిధిలోని అన్ని క్యాన్సర్ ఆసుపత్రులు, చికిత్స కేంద్రాలను ఏడు రోజుల్లో తనిఖీ చేయాలి. ఆసుపత్రుల్లో సాధారణంగా వినియోగించే క్యాన్సర్ మందులు తగ్గించిన ధరలకు అందుబాటులో ఉన్నాయా, ప్రతి ఔషధానికి కనీసం ఒక కంపెనీ మందు నిల్వ ఉందా, ధరల జాబితా ప్రదర్శిస్తున్నారా అనే అంశాలను
పరిశీలించాలి.

నవంబరు 9 నుంచి తగ్గించిన ధరలకు మందులు విక్రయిస్తున్నారా లేదా తెలుసుకునేందుకు ప్రతి ఔషధానికి సంబంధించి ఇటీవల జారీ చేసిన బిల్లులను పరిశీలించాలి. పాత ధరలతో ముద్రించిన ప్యాకెట్లలో ఉన్న మందులను సైతం తగ్గించిన ధరలకే విక్రయిస్తున్నారా అనేది నిర్ధారించాలి.
తయారీ కంపెనీల సరఫరా ఏజెంట్లు, సూపర్ స్టాకిస్టుల వద్ద ఔషధాల సవరించిన ధరల జాబితా (ఫారం--5) అందిందా లేదా ఔషధ తనిఖీ అధికారులు పరిశీలించాలి. నవంబరు 9 నుంచి జారీ చేసిన బిల్లుల్లో తగ్గించిన ధరలు నమోదు చేశారా, ఆ తేదీ నాటి నిల్వలు, ప్రస్తుత నిల్వలు ఎంత ఉన్నాయనే వివరాలను తనిఖీ చేయాలి.

పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం

హైదరాబాద్, నవంబర్ 10: ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల జీవితాల్లో వెలుగులు నింపారంటూ రేవంత్ సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రశంసల జల్లు కురిపించారు. దీపావళి సందర్భంగా షాద్ నగర్‌లో ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇంట్లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పండుగ వేడుకలు చేసుకున్నారు. అందుకు సంబంధించిన వీడియోను ఎంపీ రాహుల్‌గాంధీకి టీ పీసీసీ చీఫ్ చూపించారు.అనంతరం తెలంగాణలో రేవంత్ సర్కార్ చేపట్టిన పథకాలపై ఎంపీ రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అలాగే సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర పథకాలను ఎంపీ రాహుల్ గాంధీ మెచ్చుకున్నారు.

ఏపీ నిరుద్యోగులకు శుభవార్త..



అమరావతి, నవంబర్10: నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గ్రూప్-2 పూర్తి స్థాయి నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 720 పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం ఖాళీల్లో 471 ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 249 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ గ్రూప్-2 ఉద్యోగాలు నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరి తేదీ డిసెంబర్ 11వ తేదీ.2027 ఫిబ్రవరి 21వ తేదీన గ్రూప్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించనున్నారు. ఇది ఆఫ్ లైన్‌లో నిర్వహిస్తారు. ఆన్‌లైన్‌లో జరిగే మెయిన్స్ పరీక్ష తేదీలను తర్వాత ఏపీపీఎస్సీ వెల్లడించనుంది.

ఎగ్జిక్యూటివ్ విభాగంలో..
డిప్యూటీ తహసీల్దార్: 203 డిప్యూటీ ఎంపీడీవో: 176
గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆఫీసర్: 40
ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ ఎస్సై: 29
నాన్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో..
అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ : 80

సీనియర్ అకౌంటెంట్: 91

ఓపీఎస్ పునరుద్ధరణ కోసం ఉద్యోగుల సమరశంఖం

మినహాయిస్తే 2.2 లక్షల మంది ఉద్యోగులు సామూహిక సెలవులు పెడుతారని సీపీఎస్ఈయూ నేతలు తెలిపారు.
మూడేండ్ల క్రితం హామీ.. ఆచరణలో శూన్యంసీపీఎస్‌ను రద్దుచేస్తామని.. పాత పింఛన్ విధానం పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీనిచ్చింది. 2023 నవంబర్ 17న కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఈ 17వ తేదీకి మూడేండ్లు పూర్తవుతుంది. ఇంతవరకూ ఈ హామీని నెరవేర్చలేదు. ఈ నేపథ్యంలో 'కాంగ్రెస్ మ్యానిఫెస్టో డే' అయిన నవంబర్ 17లోపు సీపీఎస్‌ను రద్దుచేయాలని సర్కార్‌కు సీపీఎస్ఈయూ డెడ్‌లైన్ విధించింది. లేదంటే 17న ఉద్యోగులమంతా సామూహిక సెలవులు పెడుతామని ఆగస్టు 23న అల్టిమేటం జారీచేసింది. అయినప్పటికీ, మ్యానిఫెస్టో హామీ కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదలైన నవంబర్ 17తేదీనే లక్ష్యంగా చేసుకొని సీపీఎస్ఈయూ ఉద్యమబాట పట్టింది.

అధ్యయన కమిటీ ఏమైంది?

కొంతకాలం క్రితం ఉద్యోగుల పోరాటంతో దిగి వచ్చిన సర్కార్.. సీపీఎస్ రద్దుకు అధ్యయన కమిటీని నియమిస్తామని హామీనిచ్చింది. మూడు నెలల్లో నివేదిక తెప్పించుకుంటామని తెలిపింది. ఎవరెవరితో కమిటీ వేయాలో పేర్లు కూడా తీసుకున్నది. కానీ, ఇంతవరకూ అధ్యయన కమిటీని నియమించలేదు. జీవో ఇవ్వలేదు. సీపీఎస్ రద్దు హామీతోపాటు అధ్యయన కమిటీ విషయంలోనూ సర్కార్ మళ్లీ ధోకా చేసిందన్న అసంతృప్తి ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్నది.

అక్కడ రద్దు.. మరీ ఇక్కడెందుకు వెనుకడుగు?

సీపీఎస్ రద్దుపై కాంగ్రెస్ వైఖరిని ఉద్యోగులు నిరసిస్తున్నారు. అసలు పాత పింఛన్ విధానాన్ని రద్దు చేసిందే కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్. అయితే, ఆ తర్వాత సీపీఎస్ అంశంపై కాంగ్రెస్ తన స్టాండ్‌ను మార్చుకున్నది. సీపీఎస్‌ను రద్దుచేస్తామని పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హామీలిచ్చింది. సీపీఎస్ రద్దు డిమాండ్‌తోనే కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోనూ అధికారంలోకి వచ్చిందని ఉద్యోగులు చెప్తున్నారు. కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వమున్న ఝార్ఖండ్‌లోనూ సీపీఎస్ రద్దుచేస్తామని తెలిపింది. ఉత్తరాదిలో సీపీఎస్‌ను రద్దుచేసిన కాంగ్రెస్.. దక్షిణాదిలో మాత్రం ఆ ఊసెత్తడంలేదని, కర్ణాటక, కేరళ, తెలంగాణలో వంచనకు పాల్పడిందని ఉద్యోగులు మండిపడుతున్నారు.

విస్తరిస్తున్న కొత్త కొవిడ్ వేరియంట

ప్రవేశించగలిగే సామర్థ్యం పీజే.2.1కు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.దీనికి తగిన క్లినికల్ ఆధారాలు ప్రస్తుతం లేవు. ఈ వైరస్ మ్యుటేషన్లకు ప్రత్యేక లక్షణాలను కూడా పరిశోధకులు ఇంకా గుర్తించలేదు. కొవిడ్-19 లక్షణాల మాదిరిగానే జ్వరం, శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్లు కూడా ఉండవచ్చునని, అందువల్ల కేవలం లక్షణాల ఆధారంగా అస్వస్థతకు కారణాన్ని గుర్తించడం సాధ్యం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

పవన్ కల్యాణ్‌తో విడాకులు.. అన్నా లెజినోవా కీలక నిర్ణయం



పవన్ కల్యాణ్ సతీమణి అన్నా కొణిదెల కీలక నిర్ణయం తీసుకుంది. విడాకుల ప్రకటన అనంతరం ఆమె తన సోషల్ మీడియా ఖాతాను తొలగించింది. డివోర్స్‌పై ఇద్దరు సంయుక్త ప్రకటన చేసిన త?ర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. వెంటనే ఆమె తన ఇన్‌స్టా ఖాతాను తీసేసింది. గత కొన్ని నెలలుగా అన్నా కొణిదెల ఇన్‌స్టాగ్రామ్‌లో చురుకుగా ఉన్నారు. 2013లో వీరి వివాహం తర్వాత కుటుంబంతో కలిసి పలు సందర్భాల్లో ఆమె పోస్టులు పెట్టారు. విడిపోతున్నట్లు ప్రకటించిన వెంటనే సోషల్ మీడియా అకౌంట్ డీయాక్టివేట్ చేసింది.

అయితే తామిద్దరం పరస్పర అంగీకారంతో విడాకుల నిర్ణయం తీసుకున్నామని ప్రకటనలో తెలిపారు. తాము స్నేహితులుగా కొనసాగుతామని.. తమ పిల్లలకు అంకితభావం గల తల్లిదండ్రులుగా ఉంటామని తెలిపారు. వారి సంతోషం, శ్రేయస్సు ఎల్లప్పుడూ మా ఇద్దరి ప్రాధాన్యతగా ఉంటుందని వెల్లడించారు. ఇలాంటి సమయంలో తమ గోప్యతను గౌరవించాలని కూడా కోరారు.కాగా.. అన్నా కొణిదెలను పవన్ కల్యాణ్ మూడో వివాహం చేసుకున్నారు. అంతకుముందు పవన్ 1997 సెప్టెంబర్‌లో నందినిని మొదటిసారి వివాహం చేసుకున్నారు. ఈ జంట 1999లో విడిపోయినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. 2008లో మాత్రమే అఫీషయల్‌గా విడిపోయారు. ఆ తర్వాత 2009లో నటి రేణు దేశాయ్‌ను పవన్ వివాహం చేసుకున్నారు. 2000లో వచ్చిన 'బద్రి' అనే తెలుగు సినిమాలో కలిసి నటించారు. వీరికి అకిరా నందన్ అనే కుమారుడు, ఆధ్య అనే కుమార్తె అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత వీరిద్దరి బంధం 2012లో ముగిసింది. 2013 సెప్టెంబర్‌లో రష్యాకు చెందిన అన్నా లెజ్నెవాను పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరు తీన్‌మార్ మూవీలో కలిసి నటించారు. వీరికి ఇద్దరు పిల్లలు, కుమార్తె పోలెనా అంజనా పవనోవా, కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఉన్నారు.

హసీనా బంగ్లాదేశ్‌కు వస్తే ఉరిశిక్ష తప్పదు



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ చీఫ్ ప్రాసిక్యూటర్ అమీనుల్ ఇస్లాం కీలక హెచ్చరిక చేశారు. హసీనా తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తే ఆమె మరణశిక్ష తీర్పును ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేశారు. హసీనాకు ఇక మరో మార్గం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

2024 ఆగస్టులో బంగ్లాదేశ్‌లో జరిగిన ప్రజా ఉద్యమం నేపథ్యంలో అధికారాన్ని కోల్పోయిన హసీనా భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. నిరసనకారులపై జరిగిన అణచివేతకు సంబంధించి మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ట్రైబ్యునల్ ఆమెకు మరణశిక్ష విధించింది.

డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వెళ్లాలని భావిస్తున్నట్లు గతంలోనే హసీనా ప్రకటించారు. అంతేకాదు అవసరమైతే కోర్టులో లొంగిపోయేందుకు కూడా సిద్ధమని రాయిటర్స్‌కు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌కు తనకు కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు జారీ చేయాలని లండన్‌కు చెందిన తన న్యాయవాదుల ద్వారా ఆమె లేఖ పంపించారు.

అయితే ఈ అభ్యర్థనను బంగ్లాదేశ్ ప్రభుత్వం తిరస్కరించింది. మరణశిక్ష పడిన వ్యక్తికి ప్రయాణ పత్రాలు జారీ చేయడానికి చట్టపరమైన అవకాశం లేదని ప్రాసిక్యూటర్ అమీనుల్ ఇస్లాం పేర్కొన్నారు. నిజంగా స్వదేశానికి రావాలనుకుంటే భారత ప్రభుత్వాన్ని సంప్రదించి, భారత్-బంగ్లాదేశ్ మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం తనను అప్పగించాలని కోరాలని సూచించారు.

ఇక మరోవైపు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ కూడా హసీనా తిరిగి రావడానికి అప్పగింత ఒప్పందమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. కాగా ఈ వ్యవహారంతో భారత్-బంగ్లాదేశ్ మధ్య ఇప్పటికే ఉన్న దౌత్య సంబంధాల ఉద్రిక్తత మరింత పెరిగే అవకాశం కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు.

అనంతపురంలో మేయర్ రచ్చ

టీడీపీ ఎమ్మెల్యేలకు అనంత వెంకటరామిరెడ్డి బిగ్ సవాల్



అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో విజయం ప్రతిపక్షం వైసీపీలో ఆత్మవిశ్వాసం నింపింది. కార్పొరేషన్‌లో మేయర్ సీటు దక్కించుకున్న ఉత్సాహంతో అధికార పక్షంపై పైచేయి సాధించే వ్యూహాలకు పదును పెట్టింది. ఇందులో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు అనంతవెంకటరామిరెడ్డి అధికార పార్టీని రెచ్చగొట్టేలా చేసిన చాలెంజ్ విస్తృత చర్చకు దారితీస్తోంది. అనంతపురం కార్పొరేషన్ లో వైసీపీ విజయాన్ని పార్టీ ఘనతగా భావిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి జిల్లాలో టీడీపీ ప్రాభవం కోల్పోయిందని ప్రచారం చేస్తున్నారు. జిల్లా ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్లాలని, మళ్లీ వారు గెలిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. ూశ్రీంశీ =ముఎ – రాప్తాడు బాలిక ఆరోగ్యంలో కీలక మార్పు.. ప్రాణాపాయం దాటినట్లే! అనంతపురం కార్పొరేషనులో సాధించిన విజయాన్ని ఆసరాగా చూసుకుని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంతవెంకటరామిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తి రేపుతున్నాయి. అధికార కూటమి నేతలపై మానిసికంగా పైచేయి సాధించే వ్యూహంతోనే అనంత వెంకటరామిరెడ్డి ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అంటున్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థిని పడగొట్టాలంటే వారి మానిసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలనే రాజనీతిని పాటిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం కార్పొరేషన్ లో వైసీపీ విజయంతో టీడీపీ పనైపోయిందన్న భావన కల్పించాలని చూస్తున్నారని అంటున్నారు. అయితే ఆయన సవాల్ ను వెంటనే స్వీకరించిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఉమ్మడి జిల్లాలో 14 మంది టీడీపీ ఎమ్మెల్యేల రాజీనామాకు డిమాండ్ చేసిన అనంతవెంకటరామిరెడ్డి ముందుగా వైసీపీకి చెందిన 11 మందితో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు సిద్ధమవ్వాలని ప్రతిసవాల్ విసిరారు. ూశ్రీంశీ =ముఎ – ఆ ఓటు మీ ఇష్టం.. ఇదే కూటమికి శాపమైందా.. ?ూఎజవతీఅంవఎవత్ దీంతో అనంతపురం రాజకీయాలు వేడెక్కాయని అంటున్నారు. నిజానికి అనంతపురం కార్పొరేషన్ లో టీడీపీ పోటీ చేస్తే ఫలితాలు వేరుగా వచ్చేవని అభిప్రాయపడుతున్నారు. ఇందుకు కారణం కార్పొరేషన్ పరిధిలో మెజార్టీ డివిజన్లను కూటమి దక్కించుకోవడమే అంటున్నారు. కార్పొరేషన్ లో మొత్తం 62 డివిజన్లు ఉండగా కూటమికి 37, వైసీపీకి 21 వచ్చాయి. మిగిలిన 4 స్థానాలను ఇతరులు గెలుచుకున్నారు. కూటమిలో టీడీపీకే 30 సీట్లు రాగా, జనసేన 6, బీజేపీ 1 చోట గెలిచాయి. అయితే పొత్తుల్లో భాగంగా మేయరు సీటును బీజేపీకి కేటాయించారు. దీంతో ఓటు బదిలీ సక్రమంగా జరగక బీజేపీ అభ్యర్థి కోట్ల అజేష్ బాబు సుమారు 6 వేల ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. మేయరుగా వైసీపీ అభ్యర్థి బీ.సీ.రమేష్ గౌడ్ విజయం సాధించారు. దీంతో ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్నట్లు కనిపించిన వైసీపీలో ఒక్కసారిగా ఉత్సాహం వచ్చింది.

పీవీ సింధుకు అరుదైన గౌరవం..

అభినందనలు తెలిపిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి, నవంబర్10: భారత ఒలింపిక్ సంఘంఅథ్లెట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఎంపిక కావడం పట్ల రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా పీవీ సింధుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. అథ్లెట్స్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా భారత హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఎన్నిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐఓఏ జనరల్ బాడీలో అథ్లెట్ ప్రతినిధులుగా మీరాబాయి చాను, సాజన్ ప్రకాష్ ఎంపిక కావడం భారత క్రీడారంగానికి గర్వకారణమని చెప్పారు.అంతర్జాతీయ స్థాయిలో దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన క్రీడాకారులకు కీలక బాధ్యతలు దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. క్రీడాకారుల నాయకత్వంలో భారత క్రీడారంగం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ఏపీలో క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు.

ట్రంప్‌కు సొంత ప్రజల నుంచి మరో షాక్..!



అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రజల నుంచి మరో ఎదురుదెబ్బ తగిలింది. కొంతకాలంగా ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని, ట్రంప్ విధించిన దిగుమతి సుంకాలను రద్దు చేయాలని మెజారిటీ అమెరికన్లు కోరుకుంటున్నట్లు రాయిటర్స్-ఇప్సోస్ సర్వే వెల్లడించింది .భారీ మెజారిటీ సాధించారు. దాంతో వచ్చే ఏడాది జనవరి 3 నుంచి కొత్త కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టనుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సర్వేలో 71 శాతం మంది ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేలా కాంగ్రెస్ చట్టం తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. వీరిలో ఎక్కువ శాతం మంది డెమొక్రాట్లు, తర్వాత స్థానంలో రిపబ్లికన్లు ఉన్నారు.అలాగే ట్రంప్ ప్రభుత్వం విధించిన దిగుమతి సుంకాలను కూడా రద్దు చేయాలని 62 శాతం మంది కోరుకున్నారు. ఇరాన్ యుద్ధం కారణంగా ఇంధన ధరలు పెరగడం, దిగుమతి సుంకాలతో నిత్యావసరాల ధరలు అధికమవడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొత్త కాంగ్రెస్ తొలి 100 రోజుల్లో జీవన వ్యయాన్ని తగ్గించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని 90 శాతం మంది అభిప్రాయపడ్డారు.ఇక మరోవైపు ట్రంప్‌ను అభిశంసించే ప్రయత్నం దేశానికి మంచిది కాదని 42 శాతం మంది పేర్కొనగా.. 33 శాతం మంది దానికి మద్దతు తెలిపారు. ట్రంప్ ఆమోద రేటింగ్ 32 శాతానికి పడిపోయినట్లు సర్వే వెల్లడించింది. డెమొక్రాట్లకు 45 శాతం, రిపబ్లికన్లకు 35 శాతం మంది మాత్రమే సానుకూలంగా ఉన్నారు. అమెరికా దేశ వ్యాప్తంగా 1,705 మంది పెద్దల నుంచి ఆన్‌లైన్‌లో అభిప్రాయాలు సేకరించి ఈ సర్వే నిర్వహించినట్లు సమాచారం.

వాయు కాలుష్యంలో భారత్ విశ్వగురు'గా మారుతోందా?



న్యూఢిల్లీ: దేశంలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పాలనలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోకుండా కేవలం ప్రచార ఆర్భాటాలు, వాగ్దానాలు, నిందారోపణలకే పరిమితమయ్యారని ఆరోపించారు.

గతేడాది ఏక్యూఐ కేంద్రాల చుట్టూ నీటిని స్ప్రే చేయగా ఈసారి 36 కేంద్రాల్లో పీఎం2.5 రీడింగ్స్ కనిపించకుండా పోయాయని ఆయన విమర్శించారు. 2019లోనే వాయు కాలుష్యాన్ని ప్రధాన సవాలుగా ప్రధాని మోదీ పేర్కొన్నారనీ, అయితే తన 12 ఏళ్ల పాలనలో ఆశించిన చర్యలు మాత్రం లేవన్నారు.

ఢిల్లీలో 2023లో కాలుష్యం కారణంగా ఏకంగా 17,188 మంది మరణించారని, అంతకుముందు 2021లో ఐదేళ్లలోపు పిల్లల్లో 1.69 లక్షల మరణాలు నమోదయ్యాయని గణాంకాలను ప్రస్తావించారు. అంతేకాదు ఢిల్లీలో క్లీన్ ఎయిర్ నిధుల్లో రూ.1,154 కోట్లు ఖర్చు చేయలేదని, అందులో కేవలం 17 శాతం నిధులే వినియోగించారని ఖర్గే పేర్కొన్నారు.

కాగా నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసి, కాలుష్య ఉద్గారాలను తగ్గించడంతో పాటు నిబంధనలను కూడా కఠినంగా అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు.

స్వచ్ఛమైన గాలి ప్రజల ప్రాథమిక హక్కు అని, అది ఎవరో ఇచ్చే వరం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కాలుష్యంపై ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

ఒక ఎఫైర్ ఖరీదు అక్షరాల రూ.18 లక్షల కోట్ల నష్టం.

జెన్సెన్ హువాంగ్‌కు చైనా వ్యాపారవేత్తతో సంబంధాలున్నాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణలు అమెరికా-చైనా టెక్ వార్ నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలకు దారితీసినట్లు కథనం పేర్కొంది. ఈ వివాదంతో ఇన్వెస్టర్లలో కలవరం, రూ.18 లక్షల కోట్ల సంపద నష్టం జరిగిందనే ప్రచారం సాగుతోంది. అయితే ఈ ఆరోపణలకు విశ్వసనీయమైన ఆధారాలు, మార్కెట్ నష్టానికి సంబంధించిన ధ్రువీకరణ అవసరం. దీఎ: ూ.చీ.ఖబఖితీ । 10 చీశీజ 2026 1:37 ూవీ శ్లాఘితీవ: ఒక ఎఫైర్ ఖరీదు అక్షరాల రూ.18 లక్షల కోట్ల నష్టం.. ఎంత పెద్ద శక్తివంతుడైనా.. ఓ 'కాంత' దాసుడేనని ఊరికే అనలేదు పెద్దలు.. టెక్నాలజీలో తోపు అయిన ఎన్వీడియా సీఈవో అమ్మాయి పలకరించేసరికి ఫ్లాట్ అయిపోయి బెండ్ అయిపోయాడు. ఇప్పుడు తన ఇన్నాళ్లు సంపాదించుకున్న పరువు ప్రతిష్ట సహా మొత్తం కోల్పోయాడు.. ఒక వ్యక్తిగత వ్యవహారం.. ప్రపంచ టెక్ రంగంలో కలకలం రేపిందంటే మామూలు విషయం కాదు.. కార్పొరేట్ ప్రపంచంలో వ్యక్తిగత జీవితం.. కంపెనీ ప్రతిష్ఠ.. పెట్టుబడిదారుల నమ్మకం ఎంత బలంగా ముడిపడి ఉంటాయో ఎన్వీడియా వ్యవహారం మరోసారి చర్చకు తెరలేపింది. ూశ్రీంశీ =ముఎ – ఏపీ క్యాబినెట్ మీటింగ్‌లో ఊహించని ఘట్టం! చిప్‌లతో ప్రపంచాన్ని ఏలుతున్న టెక్ దిగ్గజం ఎన్వీడియా బోర్డు రూమ్‌లో ఇప్పుడు చిప్‌ల మోత కంటే.. గాసిప్‌ల మోతే ఎక్కువగా వినిపిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవంతో ట్రిలియన్ల డాలర్ల సామ్రాజ్యాన్ని నిర్మించిన సీఈవో జెన్‌సెన్ హువాంగ్.. ఇప్పుడు టెక్నాలజీతో కాదు.. తన 'వ్యక్తిగత టెక్' కనెక్షన్లతో గ్లోబల్ మార్కెట్‌లో సునామీ సృష్టించారు. కంపెనీ వ్యాపారం ఒక్క రోజులో పడిపోలేదు. చిప్ ఫ్యాక్టరీలు మూతబడలేదు. అయినాసరే ఒక్క వ్యక్తిగత వ్యవహారం కారణంగా ఏకంగా రూ.18 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద గాల్లో కలిసిపోయింది. బిజినెస్ అంటే ప్రాఫిట్‌లు, ప్రొడక్షన్ అనుకునేవాళ్లకు.. "అసలు కథ బెడ్‌రూమ్ నుంచి బోర్డు రూమ్‌కి ఎలా మారుతుందో" ఎన్వీడియా ఉదంతం కళ్లకు కట్టింది. ూశ్రీంశీ =ముఎ – ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ అత్యవసర భేటీ.. తమిళనాడులో ఏం జరగబోతోంది? ూఎజవతీఅంవఎవత్ ఎన్వీడియా సీఈవోకు చైనా 'స్పై అలైస్'తో సంబంధాలున్నాయంటూ సోషల్ మీడియాలో సాగుతున్న ప్రచారం ఇప్పుడు వాల్ స్ట్రీట్‌లో మంటలు పుట్టిస్తోంది. అసలు చిప్‌లు ఎగుమతి కాకపోయినా.. సీఈవో గారి లవ్ స్టోరీ ఎగుమతులు మాత్రం సరిహద్దులు దాటి మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి.

రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు,అలవెన్సులు పెంచాలి

రైస్ మిల్లర్స్‌ను కోరిన టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.



హుజూర్ నగర్, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు,అలవెన్సులు పెంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లర్స్‌ను కోరారు.సోమ వారం సాయంత్రం సూర్యా పేట జిల్లా హుజూర్‌నగర్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావుకు రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ తరపున 15 డిమాండ్లతో కూడిన కోర్కెల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ యజమానులతో చర్చించి డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పందం గత నెల అక్టోబర్ 31వ, తేదీతో ముగిసిందని,తిరిగి నూతన ఒప్పందం చేసుకునేందుకు ఈ నెల 24వ, తేదీ లోపు రైస్ మిల్లర్స్‌కు అనుకూలమైన తేదీని తెలియజేయాలని కోరారు. ఇరువర్గాల మధ్య జాయింట్ చర్చలు నిర్వహించి కార్మికుల 15 డిమాండ్లను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు రోషపతి.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ టి ఎన్ టి యు సి అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న యాదవ్,ప్రధాన కార్యదర్శి కంకణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు తక్షణమే ఇవ్వాలి

టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.



హుజూర్ నగర్, మున్సిపల్ కార్మికులకు రెండు నెలల జీతాలు లేక పండగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని అప్పులు చేసి పండగ జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. మున్సిపల్ కమిషనర్ తక్షణమే కార్మికుల వేతన సమస్యలు పరిష్కరించాలని కోరారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో ఆదివారం మున్సిపల్ కార్మికులతో శీతల రోషపతి మాట్లాడుతూ రెండు నెలల నుండి జీతాలు లేక,ఒక సంవత్సరం నుండి బట్టలు,చెప్పులు,కొబ్బరి నూనె తదితర ఐటమ్స్ ఇవ్వకుండా,పి ఎఫ్ బకాయిలు రెండు సంవత్సరాల నుండి కార్మికుల అకౌంట్లో జమ చేయకుండా అనేక ఇబ్బంది పెడుతున్నారని,కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని లేకుంటే కార్మికులు ఆందోళనకు సిద్ధం కావాలని రోషపతి కోరారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,స్వరూప నాగమణి,కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కంటి వెలుగుకు సర్పంచ్ ప్రభాకర్ చొరవ

ఉచిత కంటి వైద్య శిబిరం 100 మందికి వైద్య పరీక్షలు.. 50% శాతం రాయితీతో కళ్లద్దాలు



గట్టుపల్, నవంబర్ 10:
గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నల్గొండ జిల్లా గట్టుపల్ మండలం లోని శేరిగూడెం సర్పంచ్ పంకర్ల ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తన ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశా ఐ హాస్పిటల్, నల్ల గొండ వైద్య బృందం సహకారం తో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ స్తుల నుంచి మంచి స్పందన లభించింది.ఈ సందర్భం గా వైద్యులు సుమారు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. అవసరమైన వారికి 50% శాతం రాయితీతో కళ్లద్దాలు అందించే ఏర్పాటు చేశారు.

ప్రజా సేవే లక్ష్యంగా..
గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ సర్పంచ్ ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని ఈ శిబిరం ద్వారా వివరించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే సర్పంచ్ ప్రభాకర్ ప్రయత్నాన్నిగ్రామస్తులు అభినందించారు.

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు అండగా ఉంటాడు

టీపీసీసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం

హైద్రాబాద్ నవంబర్ 10;తెలంగాణ ఉద్యమ కారుడు లక్ష్మణ్ గౌడ్ కు సీఎం రేవంత్ రెడ్డి 5లక్షలు,డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ కోసం అప్పుల పాలై లక్ష్మణ్ గౌడ్ చనిపోతే కేసీఆర్,హరీష్ రావు, కేటీఆర్ పరమర్శించ లేదు.లక్ష్మణ్ గౌడ్ ,కేసీఆర్ పార్టీలో ఉండి తెలంగాణ ఉద్యమం లో కేసీఆర్ తో కలిసి పని చేశారు తెలంగాణ ఉద్యమ కారులో ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు అండగా ఉంటాడుప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గా అన్ని సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతా తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ,మీకు కాంగ్రెస్ అండగా ఉంటుందనిఉద్యమ కారుల అన్ని సమస్యలు పరిస్కారం అవుతాయి, ఆందోళన చెందాల్సిన అవసరం లేదుజనవరి 5వ తేదీ ఇందిరా పార్కు దగ్గర తెలంగాణ ఉద్యమ కారులతో సభ ఏర్పాటు చేస్తాం జనవరి 5తరవాత ఉద్యమ కారులను జేఏసీ చైర్మెన్ గా సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకెళతా ఉద్యమ కారుల అన్ని సస్యలు పరిస్కారం అయ్యేందుకు నేను కృషి చేస్తా నన్నారు.2001 లో కేసీఆర్ పార్టీ పెట్టుకుందు2001 నుండి 2009 వరకు దొర కేసీఆర్ ను ఎవరు నమ్మలేదు ల్ మళ్ళీ దొరల రాజ్యం వస్తే మాకు కష్టం అవుతుంది అని కేసీఆర్ ను ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలు నమ్మలేదు విద్యార్థి, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల జేఏసీ ని నమ్మి ప్రజలు బయటకు వచ్చారుతెలంగాణ రావడం లో నాలుగు కోట్ల మంది త్యాగాలు ఉన్నాయిఉస్మానియా విద్యార్థులు తెలం గాణ ఉద్యమానికి పునాదులు వేశారుసోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ కేసీఆర్ దొర చేతుల్లోకి



పోయిందిఇప్పటి వరకు బలిదానం అయిన వారి ఆత్మకు శాంతి చేకూరలేదుగల్లీ నుండి ఢిల్లీ వరకు మేము ఉద్యమం చేశాంతెలంగాణ కోసం నా లాంటి వారు ఎంతో మంది కోట్ల ఆస్తులు పోగొట్టుకున్నారు తెలంగాణ ఉద్యమం తో సంబందం వారు లక్షల కోట్లుసంపాదించు కున్నారన్నారు.

తెలంగాణలో బియ్యం ధరలకు కళ్లెం..

కిలో బియ్యానికి గరిష్ట ధరలు ఖరారు..

ప్రభుత్వం కీలక నిర్ణయం!

అధిక ధరలకు విక్రయిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు!



ఆమనగల్లు, నవంబర్ 10
తెలంగాణ రాష్ట్రంలో బియ్యం ధరల పెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మార్కెట్‌లో బియ్యం కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారంపై పౌరసరఫరాల శాఖ స్పందించింది. రాష్ట్రంలో బియ్యం కొరత ఉందనే ప్రచారాన్ని నమ్మి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. బియ్యం ధరలను వ్యాపారులు ఇష్టానుసారంగా పెంచి విక్రయించకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బియ్యం రకాల వారీగా గరిష్ఠ విక్రయ ధరలను నిర్ణయించినట్లు వెల్లడించింది.
ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరల ప్రకారం బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలో గరిష్ఠంగా రూ.66కు మాత్రమే విక్రయించాలి. ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం బియ్యం కిలో ధర రూ.74కు మించకూడదని స్పష్టం చేసింది. అలాగే హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకం బియ్యం కిలో గరిష్ఠ ధరను రూ.79గా నిర్ణయించింది. నిర్ణయించిన ధరలకు మించి ఏ వ్యాపారి కూడా బియ్యం విక్రయించకూడదని సూచించింది.
బియ్యం రకాల వారీగా గరిష్ఠ ధరలు
– బీపీటీ, కేఎన్ఎం -- కిలో రూ.66
– ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా -- కిలో రూ.74
– హెచ్ఎంటీ, జేఎస్ఆర్ -- కిలో రూ.79
అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు!
ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ హెచ్చరించింది. మార్కెట్‌లో ధరల నియంత్రణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించింది. వినియోగదారుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేసే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.
వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి!
బియ్యం కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు తప్పనిసరిగా ధరలను పరిశీలించాలని పౌరసరఫరాల శాఖ సూచించింది. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరల కంటే ఎక్కువ మొత్తానికి బియ్యం విక్రయిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరింది. బియ్యం కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మి ఆందోళనకు గురికావద్దని సూచించింది.రాష్ట్రంలో బియ్యం ధరలను నియంత్రించి వినియోగదారులకు న్యాయమైన ధరలకు బియ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.

ఘనంగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న వివిధ కార్మిక సంఘాల నేతలు, కార్యకర్తలు.



హుజూర్ నగర్, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి హుజూర్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా మంగళవారం హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాగన్న గౌడ్ దంపతులు జన్మదిన కేకను కట్ చేసి ఐ ఎన్ టి యు సి అనుబంధ యూనియన్ నాయకులతో సంబరాలు జరుపుకున్నారు.నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఐ ఎన్ టి యు సి అనుబంధ 5,000 మంది సభ్యులకు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేతృత్వంలో ఏదో ఒక విధంగా అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని, మునుముందు కూడా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఐ కె పి,అంగన్వాడి,ఆశా వర్కర్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్,ఆటో క్యాబ్ వర్కర్స్,బిల్డింగ్ వర్కర్స్,ఫార్ బాయిల్డ్ మిల్లు వర్కర్స్,పెట్టి వెండర్స్,హమాలీలు, సివిల్ సప్లై డీలర్స్,సిమెంట్ ఇండస్ట్రీ కాంట్రాక్ట్ వర్కర్స్,కెమికల్ ఇండస్ట్రీ వర్కర్స్, యొక్క సమస్యల కోసం ఐ ఎన్ టి యు సి ముందుండి పోరాటం చేసి సాధిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా తనను ఆశీర్వదించడానికి వచ్చి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి కార్మిక సోదర,సోదరీమణులకి ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బ్లాక్ ఐ ఎన టి యు సి అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,మండల అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి,పట్టణ అధ్యక్షుడు మద్దం నాగేందర్,జిల్ల నాయకులు పాశం రామరాజు యాదవ్,చింతకాయల రాము,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి,మండల మహిళా అధ్యక్షురాలు గడ్డం వేంకటమ్మ, పట్టణ అధ్యక్షురాలు శివ పార్వతి,డీలర్స్ సంఘం నాయకులు అజ్మతుల్లా,రాగం లింగయ్య,రాజీవ్ గాంధీ,మట్టపల్లి అడ్డ యూనియన్ నాయకులు హబీబ్,కస్తాల రవిందర్, ఎస్ డబ్ల్యూ సి గోడమ్స్ యూనియన్ అధ్యక్షుడు కందుల వేంకన్న,సివిల్ సప్లయ్ యూనియన్ అధ్యక్షుడు శీలం వేంకన్న,కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పాలకూరి లాలు గౌడ్,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ యూనియన్ అధ్యక్షుడు క్రాంతి, ఐ కె పి వర్కర్స్ యూనియన్ నాయకురాలు సునిత,లోకల్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ రాజలింగు



ఆదిలాబాద్ ప్రతినిధి : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో కురేన్ ఘాట్ సినిమా పోస్టర్ ను మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాజలింగు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, సీనియర్ నాయకుడు జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ సినీ పరిశ్రమకు నటీనటులను, డైరెక్టర్, రైటర్ లను నల్ల నేల అందించిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ప్రాంతంలో జరిగిన యధార్థ సంఘటన ఆధారంగా



చిత్రీకరించిన సినిమా కురేన్ ఘాట్ అని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వజ్ర వైడూర్యాలు లాంటి కళాకారులచే రూపొందించిన కురేన్ ఘాట్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులు సినిమా నిర్మాణం చేయటం చాలా గొప్ప విషయమని, మన ప్రాంత వాసులు రూపొందించిన సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. సినిమా నిర్మాతగా దొబ్బల శంకర్, దర్శకుడిగా దుర్గం విజయ్, శ్రీమాన్ హీరోగా, విలన్ పాత్రలో తోట మహేష్, వేణు సంగీతం అందించారు. లక్కీ లక్ష్మణ్ కొరియోగ్రాఫర్ గా, రమేష్ రాజ ఫైట్ మాస్టర్ గా, కంపెల శ్రీనివాస్ మాటల రచయితగా వ్యవహరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూట్యూబ్ ఇన్-ఫ్లూయెన్సర్ అనుదీప్, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ రిథమ్ సది, నమ్రిత్, గౌరీష్, గిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముడారపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

అర్హులైన ఓటర్లు ఈ నెల 21వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారికి తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో అదనపు జిల్లా వి. విక్టర్ మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ గైర్హాజరు కావడం, నివాసం మారడం తదితర కారణాలతో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ఓటర్లు తమ పేర్లను తుది ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడానికి సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్ఓలు), ఎన్నికల నమోదు అధికారులను (ఈఆర్ఓలు) సంప్రదించి నిర్దేశించిన విధానంలో ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ నెల 21.11.2026 లోపు దరఖాస్తులను సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్ల నమోదును నిర్ధారించుకోవాలని అదనపు జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కును అందజేసిన.

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య .



వరంగల్‌హనుమకొండకు చెందిన మహ్మద్ ఆదిల్ అహ్మద్ అనే బాలుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుం డగా, అతని చికిత్స కోసం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక శ్రద్ధ వహించి రూ.5 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ ఓ సి నీ మంగళవారం కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి బాధిత కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

బొగ్గు అందించేందుకు సిద్ధం సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి..





ఆదిలాబాద్ ప్రతినిధి : ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, తెలంగాణ జెన్ కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు సరఫరా చేయాలని సింగరేణి సంస్థ నిర్ణయించింది. ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి రోజుకు కనీసం 16 వేల టన్నుల బొగ్గు రవాణా జరిపేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ వేదికగా మంగళవారం సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు తెలంగాణ జెన్‌కో కేంద్రాలకు బొగ్గు సరఫరాపై సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ జెన్ కోకు జరుగుతున్న సరఫరాను మరింత పెంచాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. జెన్ కో థర్మల్ కేంద్రాలకు బొగ్గు రవాణాలో ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాతే ఇతర రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంస్థ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లకు సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరిగితే సింగరేణి తన సామర్థ్యం మేరకు మరింత బొగ్గు అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. నైనీ గనిలో ప్రస్తుతం రోజుకు సుమారు 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ప్రస్తుతం మూడు లక్షల టన్నుల బొగ్గు నిల్వ ఉందని సీఎండీ తెలిపారు. ఈ నేపథ్యంలో యాదాద్రికి బొగ్గు రవాణాను పెంచడానికి చర్యలు తీసుకోవాలని జెన్ కోకు సూచించారు. ఒడిశాలో స్థానికంగా రవాణా సమస్యల వల్ల బొగ్గు రవాణాలో కొంత జాప్యం జరుగుతోందని, నవంబర్ నెల చివరి నుండి 16 వేల టన్నులను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జెన్ కో సీఎండీ డాక్టర్ హరీష్ వివరించారు. గని నుంచి సమీప రైల్వే సైడింగ్ వరకు రోడ్డు మార్గంలో జరుగుతున్న బొగ్గు రవాణాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. గత సమావేశాల తర్వాత బొగ్గు రవాణా పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు జెన్ కో లతో సహా స్థానికంగా ఉండే పలు ప్రైవేట్ సంస్థలు కూడా నైనీ బొగ్గు కోసం విజ్ఞప్తి చేస్తున్న విషయాన్ని నైనీ జీఎం ప్రస్తావించారు.

నైనీ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో మొదటి ప్రాధాన్యంగా తెలంగాణ జెన్ కోకు సరఫరా చేయాలని, మిగిలిన బొగ్గును కూడా ఇతర సంస్థల అవసరాల కోసం రవాణా చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజు నైనీ బొగ్గు రవాణా విషయంలో తెలంగాణ జెన్ కో అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమల రావు, ఈ.డీ కోల్ మూవ్‌మెంట్ బి. వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దపల్లి నూతన ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ బాకం ఓం ప్రకాష్‌కు ఘన సత్కారం..

నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని రామగుండం డాక్యుమెంట్ రైటర్ల సంఘం ఆకాంక్ష..

: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 10:
పెద్దపల్లి నూతన ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన బాకం ఓం ప్రకాష్‌కు రామగుండం డాక్యుమెంట్ రైటర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రామగుండం డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు జి. సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు బత్తుల హరీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో నూతన బాధ్యతలు చేపట్టిన బాకం ఓం ప్రకాష్ ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందిస్తూ, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షిం చారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను ప్రజలకు మరింత సులభతరం చేయడంతో పాటు, పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల మధ్య పరస్పర సమన్వయం పెంపొందిస్తూ, ప్రజలకు సకాలంలో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. నూతన బాధ్యతల్లో బాకం ఓం ప్రకాష్ విజయవంతంగా ముందుకు సాగాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యాలయ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించాలని సంఘం ప్రతినిధులు శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు బాకం



అనుదీప్, రమేష్, ఎం. శ్రీకాంత్, తగురం నాగరాజు, ఈదునూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం నూతన ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగిసింది.

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో మెరిసిన కామారెడ్డి పోలీస్ క్రీడాకారులు

ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలతో సత్తాచాటిన పోలీసులు..

విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఐపిఎస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: వరంగల్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు, క్రీడా పోటీలు--2026లో కామారెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకురాగా, పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వారిని ప్రత్యేకంగా అభినందించి, వారి క్రీడా ప్రతిభను ప్రశంసించారు.


బ్యాడ్మింటన్‌లో: భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. లక్ష్మి మహిళల 40 ప్లస్ సింగిల్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎల్. బాబాగౌడ్, బి. లక్ష్మి 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఖోఖోలో: బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన డి. బుజ్జి కాంస్య పతకం సాధించారు. హ్యాండ్‌బాల్‌లో: డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎం. రేఖ, జి. శోభ, పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కె. ప్రియాంక, బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. సవితారాణి, పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఛి. వాసవి కాంస్య పతకాలు సాధించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,"పోలీస్ విధులు నిర్వహిస్తూనే క్రీడల పట్ల ఆసక్తి, అంకితభావంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం ఎంతో సంతోషకరమైన విషయం. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను



సమర్థవంతంగా నిర్వర్తిస్తూ క్రీడల్లోనూ ప్రతిభ చాటుకోవడం వారి పట్టుదలకు, కృషికి నిదర్శనం. వీరి విజయాలు ఇతర మహిళా పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధిస్తూ కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, డీఎస్పీ లు గటుమాల్, ఉదయ భాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్ఐ లు సంతోష్ కుమార్, నవీన్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు
నివేదిక ఇవ్వండి..
సోషల్ మీడియా కంపెనీలకు సుప్రీం ఆదేశం



డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల విషయంలో సోషల్ మీడియా సంస్థలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, సైబర్ నేరాల అడ్డుకట్టకు ప్రతిపాదిత చర్యలపై నివేదిక ఇవ్వాలని వాట్సాప్, ఇతర సోషల్ మీడియా సంస్థలను సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ వద్ద ఉన్న సాంకేతిక నివారణ చర్యల వివరాలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌కి కూడా సమర్పించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల ఖాతాదారులు సైబర్ ఫ్రాడ్‌లో డబ్బు పోగొట్టుకుంటే, ఆ నష్టాన్ని సదరు బ్యాంకులే భరించేలా ఆర్‌బీఐ నిబంధనలు తేవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది.డిజిటల్ అరెస్ట్ మోసాలపై సుమోటోగా కేసు విచారణ జరిపింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల కట్టడికి వాట్సాప్‌తో పాటు బ్యాంకులు, పోలీసు విభాగానికి కఠిన సూచనలు చేసింది. ఖాతాదారుల సాధారణ పరిమితికి భిన్నంగా పెద్దమొత్తంలో డబ్బు బదిలీ అవుతుంటే బ్యాంకులు ఎందుకు ఆపడం లేదని ప్రశ్నించింది. సైబర్ మోసాలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తు పురోగతి నివేదికలను సమర్పించాలని రాష్ట్రాల డీజీపీలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బీఐ కొత్త కేవైసీ మార్గదర్శకాలను స్వయంగా పరిశీలిస్తామని బెంచ్ వెల్లడించింది. తదుపరి విచారణ నవంబర్ 23కి వాయిదా వేసింది.

దేశం గర్వించేలా ఖేలో ఇండియా..
అధికారులకు మంత్రి శ్రీహరి కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 10: ఖేలో ఇండియా నిర్వహణపై మంత్రి వాకిటి శ్రీహరి ఈరోజు (మంగళవారం) సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణలో ఖేలో ఇండియా నిర్వహించేందుకు అవకాశం వచ్చిందన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. ఈ విషయంలో డిప్యూటీ కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తున్నట్లు వెల్లడించారు.అనవసర ఖర్చులు వద్దని.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించాలని మంత్రి చెప్పుకొచ్చారు. యువతను రీల్స్, బెట్టింగ్ మహమ్మారి నుంచి బయటకు తీసుకురావాలని డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి వాకిటి శ్రీహరి సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎజడఎండీ సోనిబాలాదేవి, వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, స్పోర్ట్స్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

గూడూరులో దారుణం..
రూ.500 అప్పు తిరిగివ్వలేదని వ్యక్తిపై వేడి నూనె పోసిన మహిళ

నెల్లూరు, నవంబర్10: నగదు అప్పు తీసుకుని.. తిరిగి చెల్లించలేదని ఓ వ్యక్తిపై మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు అతడిపై సలసల కాగే నూనె పోసింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ దారుణ సంఘటన నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరులో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై శీనయ్య కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి.. ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. గతంలో ఓ మహిళ వద్ద శీనయ్య అనే వ్యక్తి రూ.500 అప్పు తీసుకున్నాడు. ఆ నగదు తిరిగి చెల్లించాలని అతడిని ఈ రోజు సదరు మహిళ నిలదీసింది.తన వద్ద అంత నగదు లేదని ఒకింత ఆగ్రహంతో ఆమెకు బదులిచ్చాడు. దీంతో మండిపడిన ఆ మహిళ తన ఇంట్లో బాగా కాగిన నూనెను అతడిపై పోసింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలై.. బాధతో బిగ్గరగా అరిచాడు. స్థానికులు వెంటనే స్పందించి సమీపంలోని ఆసుపత్రికి క్షతగాత్రుడిని తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అతడిని నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

‘నాకు ఇష్టం లేకపోయినా బలవంతంగా ఓకే చెప్పా’

ప్రధాని పదవి చేపట్టడం తనకు ఏ మాత్రం ఇష్టం లేదని, కానీ సీనియర్ నేతల ఒత్తిడితో బలవంతంగా ఒప్పుకున్నానని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ వెల్లడించారు. ఈ మేరకు తన ఆత్మకథలో ఆసక్తికర అంశాలను రాసుకున్నారు. పదవి వద్దని ఓవైపు తన మనసు దృఢంగా చెప్పిందని, మరోవైపు బాధ్యతను వదిలేస్తే ఎదురయ్యే పరిణామాలను మెదడు హెచ్చరించిందని తెలిపారు. ఆ ఊగిసలాటలో స్పష్టమైన నిర్ణయం తీసుకోడానికి తనలో తాను ఓ యుద్ధం చేశానని ఇరవయ్యేళ్ల కిందటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు.

ఆమె రాసిన ఆత్మకథ ‘బీలాంగింగ్ : ఎ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకం మంగళవారం విడుదలైంది. కుటుంబంలో చోటుచేసుకున్న సంఘటనల నుంచి రాజకీయాల్లో పోషించిన పాత్రల వరకు తన జీవిత ప్రయాణంలో ఎదురైన ఘట్టాలను ఆమె అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2004 సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రధాని పదవిని తిరస్కరించడానికి గల కారణాలను వివరించారు. ప్రధాని పదవిని సోనియాగాంధీ ఎందుకు తిరస్కరించారో ఆమె మాటల్లోకి తెలుసుకుందాం..ఆ ఎన్నికలు జరగడానికి చాలా నెలల ముందే తాను ప్రధాని పదవి చేపట్టవద్దని నిర్ణయించుకున్నానని, ఇదే విషయం తన పిల్లలకూ చెప్పానని సోనియాగాంధీ అన్నారు. వాళ్లకు తమ నానమ్మ, నాన్న హత్యలు చూసిన తర్వాత తాను ప్రధాని కావడం ఇష్టంలేదని చెప్పారు. ప్రధాని హోదా తమ కుటుంబానికి ప్రమాదమని వారు భావించారని అన్నారు. అయితే పార్టీ నేతలకుగానీ, ప్రజలకుగానీ మొదట తన నిర్ణయాన్ని వెల్లడించలేదని చెప్పారు. ఎన్నికల వేళ పార్టీని ఐకమత్యంగా ఉంచడం గురించే తాను ఆలోచించానని సోనియాగాంధీ అన్నారు.

ఎన్నికలు సజావుగా పూర్తయి తమ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నప్పుడు తన ముందు సముద్రమంత సమస్య కన్పించిందని సోనియా తెలిపారు. ప్రధాని పదవి చేపట్టాలనే ఆలోచనను తాను పూర్తిగా వ్యతిరేకించానని, కానీ అది చెబితే పార్టీ నేతలు ఎంతగా బాధపడతారో కూడా తెలుసని



ఆ సమయంలో నా భావోద్వేగాలు క్షణక్షణానికి మారాయని పేర్కొన్నారు. ఆ మరుసటిరోజు యూపీఏ కూటమి నేతలంతా తమ ఇంట్లో సమావేశమయ్యారని,

దాదాపు గంటపాటు చర్చ అనంతరం ఈ పదవి నాకొద్దని వారికి చెప్పానని తెలిపారు.‘తాను ప్రేమించిన వ్యక్తిని కోల్పోయిన తర్వాత ఈ దేశ ప్రజలు నన్ను అక్కున చేర్చుకున్నారు. వారు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసి బాధ్యతల నుంచి ఎలా పారిపోతావంటూ నా మెదడు హెచ్చరించింది. ఎంపీల ముందు ఇదే మాట చెప్పా. మొదట నా నిర్ణయాన్ని వాళ్లు తీవ్రంగా వ్యతిరేకించారు.

సిద్దిపేటలో సీఎం సభకు భారీ ఏర్పాట్లు!

సిద్దిపేట, :ఈ నెల 19న సిద్దిపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించనున్న ఈ సభకు సంబంధించి సోమవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి పలు ప్రాంతాలను పరిశీలించారు. సభా ప్రాంగణానికి అనువైన స్థలాలు, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జులు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభ వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభిస్తారని వెల్లడించారు. అలాగే మహిళలకు చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి కూడా శ్రీకారం చుడతారని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సభ ద్వారా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు,



సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలు వివరాలను వెల్లడిస్తామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన అంశంతో పాటు ఉద్యోగ నియామకాలు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి వంటి కార్యక్రమాలపై కూడా ప్రజలకు వివరిస్తామని చెప్పారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ విజయాలతో పాటు ఇంకా అమలు చేయాల్సిన కార్యక్రమాలపై కూడా ప్రజలకు స్పష్టత ఇస్తామని తెలిపారు. సిద్దిపేటతో పాటు దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్, మానకొండూర్, సిరిసిల్ల తదితర నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ ...నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో సభా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. సభకు భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున పార్కింగ్, రవాణా సౌకర్యాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, నూతన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే సభ ప్రధాన ఉద్దేశమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాల వివరాలను ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, 20 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సిద్దిపేట సభను వేదికగా చేసుకుంటున్నామని తెలిపారు.నవంబర్ 19న సిద్దిపేటలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు.

రైతు గర్జనకు రంగం సిద్ధం..

నిర్మల్, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ, ప్రజా వ్యతిరేక విధానాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి కొండంత అండగా నిలిచేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్మల్ గడ్డపైకి వస్తున్నారని మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిర్మల్ పట్టణంలో నిర్వహించనున్న కేటీఆర్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆదిలాబాద్‌లో నిర్వహించిన సభ కంటే అత్యంత భారీ స్థాయిలో నిర్మల్ రైతు సభ చరిత్ర సృష్టించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రైతాంగం సగౌరవంగా బతికిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్, పుష్కలంగా సాగునీరు, సకాలంలో యూరియా–ఎరువుల పంపిణీ, పంట వేయగానే ఖాతాల్లో పడే రైతుబంధు, వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు చేసి మరో వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేలా పకడ్బందీ వ్యవస్థ ఉండేదని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో ఆ వ్యవస్థలన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. ప్రస్తుతం రైతులకు సాగునీరు అందక, కరెంట్ సరిగ్గా రాక, యూరియా దొరకక, చివరికి పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేక తీవ్రమైన మానసిక వేదన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడలు వంచి, కేసీఆర్ నాటి రైతు సంక్షేమాన్ని తిరిగి సాధించుకునేందుకే బీఆర్ఎస్ ఈ పోరాటం చేపట్టిందని వివరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వేల క్యూసెక్కుల నీరు దిగువకు వృథాగా పోతూ ఇతర ప్రాంతాల పాలవుతోందని, ఆ నీటిని వెంటనే ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ పునర్జీవ పథకం (వరద కాలువ) ద్వారా నీటిని పంపింగ్ చేసి ఎస్సారెస్పీ ప్రాజెక్టును తక్షణమే నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా సరస్వతి కెనాల్, సదర్‌మాట్, కడెం ప్రాజెక్టులతో పాటు నిర్మల్, ముధోల్ నియోజకవర్గాల పరిధిలోని ఎస్సారెస్పీ ఆధారిత ఎత్తిపోతల పథకాలన్నింటికీ పూర్తిస్థాయిలో నీరందించి, రాబోయే ఎండాకాలంలో పంటలను ఎండిపోకుండా కాపాడాలని స్పష్టం చేశారు.

ప్రగల్భాలు కట్టిపెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయండి..

సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనల్లో చేస్తున్న ప్రసంగాలు, ‘సునామీలు సృష్టిస్తాం’ అంటూ వాడుతున్న భాషపై వేముల ప్రశాంత్ రెడ్డి ఘాటుగా విరుచుకుపడ్డారు. రూ. 50 లక్షల లంచం ఇస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడి జైలుకు వెళ్లింది ఎవరో, అసలైన కేడీ ఎవరో తెలంగాణ సమాజానికి పూసగుచ్చినట్లు తెలుసని విమర్శించారు. అధికారం చేపట్టి నెలలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని, డొల్ల ప్రసంగాలు వినడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. రైతుల



కడుపు మండితే వచ్చే తిరుగుబాటు సునామీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని, కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని హెచ్చరించారు. నిర్మల్ లో రేపు జరిగే కేటీఆర్ రైతు గర్జన భారీ బహిరంగ సభకు ఊహించని రీతిలో స్పందన లభిస్తోందని తెలిపారు. తొలుత అంచనా వేసిన వాహనాల కంటే మూడింతల వాహనాలు కావాలని గ్రామాల నుంచి రైతులు, యువత, వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా కోరుతుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. సభా ప్రాంగణం విస్తీర్ణం దృష్ట్యా రద్దీ, తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు మహిళలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశామని, రాబోయే రోజుల్లో మహిళా వర్గాల కోసం ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.



ట్రంప్ కామెంట్స్..
మరింతగా దిగొచ్చిన చమురు ధర

అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ ధర మంగళవారం మరింతగా పడిపోయింది. గత సెషెన్‌లో 6 శాతం మేర తగ్గిన ధర తాజా సెషన్‌లో మరో 3.1 శాతం మేర తగ్గి 89.62 డాలర్లుకు (బ్యారెల్ ధర) చేరుకుంది. ఇరాన్‌పై అమెరికా దాడి చేయబోదన్న సూచనలు బలపడుతున్న నేపథ్యంలో ముడి చమురు ధర క్రమంగా దిగొస్తోంది. అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల ఫలితాలపై ఇరాన్ యుద్ధం తీవ్ర ప్రభావం చూపింది. ఈ ఎన్నికల్లో ప్రజలు అధికార రిపబ్లికన్ పార్టీని తిరస్కరించి డెమోక్రాట్లకు పట్టం కట్టిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సోమవారం అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై సైనిక దాడుల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. అయితే, తాము ఆయుధాలతో సిద్ధంగా ఉన్నామని కూడా హెచ్చరించారు. ట్రంప్ మాటాల్లో మార్పుతో మార్కెట్‌లో ధరలు పడిపోయాయి. నాటకీయ స్థాయిలో తగ్గాయి. అక్టోబర్ చివర్లో ఆరు నెలల గరిష్ఠానికి చేరుకున్న ధరలు ఆ తరువాత క్రమంగా తగ్గుతూ వచ్చాయి. జులై నెల తరువాత తొలిసారిగా అమెరికాలో గ్యాలన్ గ్యాసోలిన్ (పెట్రోల్) ధర 4 డాలర్ల దిగువకు చేరడంతో సామాన్యులు ఊపిరి పీల్చుకున్నారు.
సోమవారం శ్వేతసౌధం వద్ద అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ సైనికంగా ఇరాన్ పని అయిపోయినట్టేనని చెప్పారు. ఇకపై సైనిక దాడుల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఖతారీ ప్రధానితో సమావేశం అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, తాము ఇప్పటికీ దాడులకు సిద్ధమేనంటూ ఇరాన్‌ను హెచ్చరించారు. ఇరాన్, అమెరికాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు ప్రస్తుతం ఖతార్ మధ్యవర్తిగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే.

ఎన్విడియా అధినేతకు బిగ్ షాక్..
ఒక్కరోజే 7.4 బిలియన్ డాలర్ల సంపద ఆవిరి.!



క్ష: ఎన్విడియాఅధినేత జెన్సన్ హువాంగ్‌కు బిగ్ షాక్ తగిలింది. ప్రపంచ కుబేరుల జాబితాలో ఎనిమిదో స్థానం ఉన్న జెన్సన్ హువాంగ్‌కు వ్యక్తిగత వివాదం, కంపెనీ చుట్టూ నెలకొన్న పరిణామాలు ఒక్కసారిగా ఇబ్బందులు కలిగిస్తున్నాయి. చైనాకు సమాచారం చేరవేస్తున్నారనే అనుమానాలున్న ఓ వ్యాపారవేత్తతో ఆయనకు సంబంధాలున్నట్లు వార్తలు రావడం, ఆ తర్వాత తన భార్యకు నమ్మకద్రోహం చేసినట్లు అంగీకరించడం చర్చనీయాంశమైంది.

ఈ పరిణామాలతో ఎన్విడియా షేర్లలో ఒత్తిడి నెలకొనడంతో ఆయన సంపద భారీగా పడిపోయింది.
ఫోర్బ్స్ గణాంకాల ప్రకారం.. ఈ నెల 9న ట్రేడింగ్ ప్రారంభమైన తొలి అరగంటలోనే హువాంగ్ సంపద 7.4 బిలియన్ డాలర్లు(సుమారు రూ.6,600 కోట్లకు పైగా) తగ్గి 154.7 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచ కుబేరుల జాబితాలో 8 నుంచి 10వ స్థానానికి పడిపోయారు. వారెన్ బఫెట్, లారీ ఎల్లిసన్ ఆయన్ను అధిగమించారు. అంతకుముందు ఈ నెల 6న కూడా టెక్నాలజీ షేర్ల పతనం కారణంగా ఆయన సంపద 15.1 బిలియన్ డాలర్లు పతనమైనట్టు బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడించింది.
కాగా.. జెన్సన్ హువాంగ్‌కు ఎన్విడియాలో 3.5 శాతానికి పైగా వాటా ఉంది. ఆయన సంపదలో అత్యధిక భాగం కంపెనీ షేర్ల విలువపైనే ఆధారపడి ఉంది. అందుకే స్టాక్ మార్కెట్లో స్వల్ప మార్పులు వచ్చినా ఆయన ఆస్తుల విలువ బిలియన్ల డాలర్ల మేర మారిపోతోంది. షేర్లు కోలుకుంటే సంపద తిరిగి పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికి కంపెనీపై జరుగుతున్న దర్యాప్తు, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివాదం.. ఈ రెండూ హువాంగ్‌కు సవాళ్లుగా మారాయి.

సన్ ఫార్మాకు కీలక అనుమతి..
ఇక సెమాగ్లుటైడ్ ఔషధం ట్యాబ్లెట్ల రూపంలో..

సన్ ఫార్మాసూటికల్ ఇండస్ట్రీస్ సంస్థకు భారత్‌లో రోజుకు ఒకసారి తీసుకునే జనరిక్ సెమాగ్లుటైడ్ ట్యాబ్లెట్లను తయారు చేసి విక్రయించేందుకు కేంద్ర ఔషధ ప్రమాణ నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) అనుమతి ఇచ్చింది. ఈ ట్యాబ్లెట్లను టైప్-2 మధుమేహం చికిత్సలో రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించేందుకు ఉపయోగిస్తారు. నోవో నార్డిస్క్ సంస్థ తయారుచేసే రైబెల్సస్ ఔషధానికి ఇది చికిత్సాపరంగా సమానమైనదిగా పేర్కొన్నారు. ఈ ట్యాబ్లెట్లకు 3, 7, 14 మిల్లీగ్రాముల మూడు మోతాదుల్లో అనుమతి లభించింది. పునఃసంయోజక డీఎన్ఏ సాంకేతికత ఆధారంగా తయారయ్యే ఈ ఔషధాన్ని అసోంలోని కామ్రూప్‌లో ఉన్న సన్ ఫార్మా తయారీ కేంద్రంలో ఉత్పత్తి చేయనున్నారు.

కంపెనీల మధ్య పోటీ..

ఈ ట్యాబ్లెట్లలో ఉపయోగించే క్రియాశీల ఔషధ పదార్థాన్ని చైనాలోని హాంగ్‌జౌ ప్రాంతానికి చెందిన ఝెంగ్‌మేయ్‌హువాడోంగ్ ఫార్మాసూటికల్ సంస్థ నుంచి సేకరించనున్నారు. 2026 ప్రారంభంలో సెమాగ్లుటైడ్ ఔషధ పేటెంట్ గడువు ముగియడంతో భారతీయ ఔషధ సంస్థలు జనరిక్ రూపాలను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నాయి. టొరెంట్ ఫార్మా సెమాలిక్స్, సెంబోలిక్ పేర్లతో జనరిక్ ట్యాబ్లెట్లను తొలుత అందుబాటులోకి తీసుకొచ్చింది. డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ కూడా ఒబెడా పేరుతో ఈ ఔషధాన్ని విక్రయిస్తోంది. సన్ ఫార్మా ఇప్పటికే టైప్-2 మధుమేహం చికిత్సకు సెమాట్రినిటీ, దీర్ఘకాలిక బరువు నియంత్రణకు నోవెల్‌ట్రీట్ పేర్లతో సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్లను అందిస్తోంది. ఇప్పుడు ట్యాబ్లెట్ల రూపంలోనూ అందుబాటులోకి తీసుకురావడంతో నోటి ద్వారా తీసుకునే, ఇంజెక్షన్ రూపంలోని రెండు రకాల చికిత్సలను అందించే అవకాశం ఏర్పడింది.

ధరలు ఎంత..

సన్ ఫార్మా కొత్త ట్యాబ్లెట్ల ధరలను ఇంకా ప్రకటించలేదు. ప్రస్తుతం డాక్టర్ రెడ్డీస్ ఒబెడా ట్యాబ్లెట్ల ధరలు 3 మిల్లీగ్రాములకు రూ.99, 7 మిల్లీగ్రాములకు రూ.135, 14 మిల్లీగ్రాములకు రూ.225గా ఉన్నాయి. గతంలో అధిక ధరల కారణంగా నోటి ద్వారా తీసుకునే సెమాగ్లుటైడ్ చికిత్స ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోని ఆర్థికంగా మెరుగైన వర్గాలకే పరిమితమైంది. అయితే, దేశీయ ఔషధ సంస్థల మధ్య పోటీ పెరగడంతో ఈ చికిత్స ధరలు తగ్గి మరింత మందికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఎందుకు ఉపయోగిస్తారు..?

టైప్-2 మధుమేహం ఎక్కువగా ఉన్న భారత్‌లో ఈ ఔషధం అందుబాటులోకి రావడం చికిత్స



విధానంలో మార్పునకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంజెక్షన్లు తీసుకోవాల్సిన అవసరం లేకుండా ట్యాబ్లెట్ల రూపంలో మందు లభించడం వల్ల కొందరికి చికిత్స ప్రారంభించడం సులభమవుతుంది. సెమాగ్లుటైడ్ హెచ్‌బీఏ1సీ స్థాయిలను గణనీయంగా తగ్గించడంతోపాటు బరువు తగ్గడానికీ తోడ్పడుతుంది.
ఇది జీర్ణాశయం ఖాళీ అయ్యే వేగాన్ని తగ్గించి, ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. తద్వారా ఇన్సులిన్ నిరోధకతకు దోహదపడే అంశాల్లో ఒకటైన అధిక బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది.
అయితే, ఈ ఔషధాన్ని వైద్యుల సూచనల మేరకే ఉపయోగించాలి.

వ్యాయామం చేసేటప్పుడు ఏదిపడితే అది తింటే ప్రమాదం.. ఎందుకో తెలుసా..?

: ఈ మధ్య కాలంలో ఆరోగ్యంపై అందరికీ అవగాహన పెరిగింది. ముఖ్యంగా కూర్చుని ఉద్యోగాలు చేసేవారు అనారోగ్యాలకు గురికాకుండా ముందు జాగ్రత్తతో వ్యాయామాలు చేస్తున్నారు. అయితే కేవలం వ్యాయామం చేయగానే సరిపోదని, వ్యాయామానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన ఆహార నియమాలను కూడా పాటిస్తేనే మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఏది పడితే అది తిని వ్యాయాయం చేస్తే ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి వ్యాయామానికి ముందు, తర్వాత పాటించాల్సిన ఆహార నియామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అసవరం ఉంది. మరి ఆ నియమాలేంటో తెలుసుకుందాం..

. వ్యాయామం చేయడానికి ముందు ప్రొటీన్‌లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. అయితే ఏదైనా ఆహారంగా తీసుకున్న తర్వాత వ్యాయామం మొదలుపెట్టడానికి కనీసం గంటసేపైనా విరామం ఇవ్వాలి. లేదంటే అనవసర సమస్యలు వస్తాయి. వ్యాయామానికి ముందు తీసుకునే ఆహారం కొవ్వులు, పిండి పదార్థాల మిశ్రమంగా ఉండాలి. అరటిపండు, ఉడికించిన గుడ్లు తీసుకుంటే



మంచిది.. అదేవిధంగా వ్యాయామం తర్వాత కూడా శరీరానికి శక్తి కావాలి. అందుకే వ్యాయామం అయిన తర్వాత గంటలోపు మీకిష్టమైన పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలి. వ్యాయమం తర్వాత శరీరం అలసిపోతుంది కాబట్టి శక్తి ఎంతో అవసరం. కసరత్తుల వల్ల ఖర్చైపోయిన ఎనర్జీని పొందడానికి వోట్ మీల్, క్వినోవా, గుడ్లు, గ్రీక్ కర్డ్, చికెన్, చేపలు, గింజలు, మొలకెత్తిన విత్తనాల వంటివి తీసుకోవాలి.వ్యాయామానికి ముందు, తర్వాత కూడా మంచి నీళ్లు తాగొచ్చు. అంతేకాదు రోజులో ప్రతి అరగంటకు ఒకసారి ఒక గ్లాసు నీళు తాగితే ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం.

4. బరువులు లేపడం లాంటి ఎక్కువ కేలరీలు ఖర్చయ్యే వ్యాయామాలు చేసినప్పుడు తక్కువ కొవ్వు ఉన్న పెరుగు, ఎండు ద్రాక్ష, అరటిపండు లాంటివి తీసుకోవాలి.

. ఇక వ్యాయామానికి ముందుగానీ, తర్వాతగానీ కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలను ఆహారంగా తీసుకోకూడదు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను అస్సలు తినకూడదు. ఎందుకంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.

రోజూ సూది మంటకు బై

మధుమేహం చికిత్సలో నయాదౌర్

మధుమేహం.. ఒక్కసారి మన శరీరంలోకి ప్రవేశించిందంటే ఇక జీవితాంతం నీడలా వెంటాడుతూనే ఉంటుంది. ప్రస్తుతం వయసుతో నిమిత్తం లేకుండా వేధిస్తున్న ఈ వ్యాధిని పూర్తిగా రూపుమాపకపోయినా సరైన చికిత్సా పద్ధతులతో నియంత్రించవచ్చు. ముఖ్యంగా మధుమేహం చికిత్సలో ఇన్సులిన్‌దే కీలక పాత్ర. అయితే ఇన్సులిన్ చికిత్స అవసరమైన రోగులు ప్రతిరోజూ ఇంజెక్షన్ తీసుకోవాల్సి రావడం వారికి పెద్ద సవాలే. ఇంజెక్షన్ అంటే భయం ఉండటం, రోజువారీ షెడ్యూల్, ప్రయాణాలు, మరిచిపోవడం వంటి కారణాలతో కొందరు ఇన్సులిన్‌ను సకాలంలో తీసుకోకపోవడం లేదా మధ్యలో మానేయడం వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా ప్రతిరోజూ ఇంజెక్షన్ పొడిపించుకోవడం అనేది చాలామందిలో శారీరక, మానసిక ఇబ్బందులకు గురిచేస్తుంది.

ఇక



నుంచి ప్రతి రోజూ తీసుకోవాల్సిన ఇంజెక్షన్‌కు ‘ఎవిక్లి’ చికిత్సతో గుడ్‌బై చెప్పడంతో పాటు మధుమేహం రోగులకు ఉపశమనం కల్పించవచ్చంటున్నారు వైద్య నిపుణులు. అంటే ఇక నుంచి రోజూ ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవాల్సిన అవసరం లేదన్నమాట. ఈ విధానం మధుమేహ చికిత్సలో విప్లవాత్మక మార్పుగా చెప్పవచ్చు. ఈ కొత్త చికిత్సలో ఇన్సులిన్ ఇంజెక్షన్ ఎప్పుడు తీసుకోవాలి, ఎన్ని రోజులకు ఒకసారి, ఎలా తీసుకోవాలి, అసలు ఈ ‘ఎవిక్లి’ చికిత్సా పద్ధతి ఏంటో పూర్తి వివరాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

సాధారణంగా ఇన్సులిన్ అనేది రెండు రకాలు. మొదటిది ‘బోలస్ ఇన్సులిన్’. శరీరంలో తక్కువ సమయం పనిచేసే ఇన్సులిన్‌ను బోలస్ ఇన్సులిన్ అంటారు. ఇది 4 నుంచి 6 గంటల పాటు పనిచేస్తుంది. దీనిని భోజన సమయంలో ఇస్తారు. ఈ బోలస్ ఇన్సులిన్‌ను రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా రోజుకు రెండు నుంచి మూడుసార్లు కూడా ఇస్తారు. ఇక శరీరంలో ఎక్కువ సమయం పనిచేసే దానిని బేసల్ ఇన్సులిన్ అంటారు. మొదట్లో 12 నుంచి 16 గంటల పాటు పనిచేసే బేసిల్ ఇన్సులిన్ అందుబాటులోకి రాగా, ఆ తర్వాత 24 గంటల పాటు పనిచేసే బేసల్ ఇన్సులిన్ అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం రోగులకు దీనినే ఇస్తున్నారు. ఇప్పుడు ఇస్తున్న బేసల్ ఇన్సులిన్‌ను రోజుకు ఒకసారి తీసుకోవాల్సి ఉంటుంది. అంటే సంవత్సరానికి 365 ఇంజెక్షన్లు అవసరం.

బేసల్ ఇన్సులిన్ ఎందుకు?

మన శరీరానికి భోజనం మధ్యలో, నిద్రలో కూడా నిరంతరం కొంతమేర ఇన్సులిన్ అవసరం ఉంటుంది. దీనినే బేసల్ లేదా బ్యాక్ గ్రౌండ్ ఇన్సులిన్ అంటారు.

వైట్ క్రాప్ టాప్‌లో గ్లామర్ ట్రీట్ ఇచ్చిన దిశా పటానీ!



వైట్ క్రాప్ టాప్‌లో గ్లామర్ ట్రీట్ ఇచ్చిన దిశా పటానీ! బాలీవుడ్ గ్లామర్ క్వీన్ దిశా పటానీ సోషల్ మీడియాలో అడుగుపెడితే చాలు.. ఇంటర్నెట్ షేక్ అవ్వాల్సిందే. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేసే ఈ బ్యూటీ, తాజాగా ఆల్-వైట్ ఇండో-వెస్ట్రన్ ఫ్యూజన్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోయింది. ఒకవైపు ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే, మరోవైపు తన మార్క్ గ్లామర్‌తో ఫ్యాన్స్‌కి అదిరిపోయే విజువల్ ట్రీట్ ఇచ్చింది. ఆ ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఆల్-వైట్ డ్రెస్‌లో అద్భుతమైన లుక్: ఈ ఫోటోషూట్‌లో దిశా పటానీ వేసుకున్న వైట్ డ్రెస్ చాలా స్పెషల్‌గా ఉంది. సిల్వర్ వర్క్ చేసిన వైట్ క్రాప్ టాప్, దానికి మ్యాచింగ్‌గా ఫ్లోర్-లెంగ్త్ స్కర్ట్ ధరించింది. దీనిపైకి వేసుకున్న పొడవాటి నెట్ జాకెట్, చేతులకు ఉన్న ఎంబ్రాయిడరీ డిజైన్ ఆమె లుక్‌కి మరింత గ్రేస్ తీసుకొచ్చాయి. లైట్‌గా వేవ్స్‌లా వదిలేసిన జుట్టు, పింక్ ఇయర్ రింగ్స్‌తో దిశా పటానీ అచ్చం ఏంజెల్‌లా మెరిసిపోతోంది. ౘాశ్రీంశీ =ఝఙ - మండే రోజు రామాయణం మంటలు తెరపై హాట్.. బయట మాత్రం చాలా సిగ్గరి: సినిమాల్లో బోల్డ్ క్యారెక్టర్లు, అదిరిపోయే డ్యాన్స్ స్టెప్పులతో దిశా రచ్చ చేస్తుంటుంది

ట్రెడిషనల్ లుక్ లో మెరిసిన నిహారిక!

మెగా డాటర్ నిహారిక కొణిదెల సంప్రదాయ చీరకట్టులో ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గోల్డ్ బోర్డర్ మెరూన్ కంచిపట్టు చీర, పర్పుల్ బ్లౌజ్‌లో క్లాసీగా కనిపిస్తూ ఆకట్టుకుంది. మరోవైపు ఆమె నిర్మిస్తున్న 'పాకెట్ రాకెట్స్' సినిమా టీజర్‌కు కూడా మంచి స్పందన వస్తోంది. దీఎ: మీుఙస్త్రబ =వఙఙఎ। 10 చీశీజ 2026 4:54ౘావీ ౚాస్త్రుతీవ: ట్రెడిషనల్ లుక్ లో మెరిసిన నిహారిక! మెగా డాటర్ నిహారిక కొణిదెల ఒకవైపు నిర్మాతగా బిజీగా ఉంటూనే, మరోవైపు సోషల్ మీడియాలో తన గ్లామర్, ట్రెడిషనల్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో "ఇన్ మై అందంచందం ఎరా" అంటూ ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పచ్చని మొక్కల మధ్య నిలబడి, సంప్రదాయ చీరకట్టులో నిహారిక ఇచ్చిన ఈ సింపుల్ అండ్ క్లాసీ లుక్ అందరినీ బంవం పట్టు చీరకట్టులో అచ్చమైన తెలుగమ్మాయిలా..: ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో నిహారిక వేసుకున్న అవుట్‌ఫిట్ చాలా రిచ్‌గా, ట్రెడిషనల్‌గా ఉంది. గోల్డ్ బోర్డర్ ఉన్న మెరూన్ రెడ్ కంజీవరం పట్టు చీర (లంగా ఓణీ స్టైల్), దానికి కాంబినేషన్‌గా హెవీ ఎంబ్రాయిడరీ, జర్దోసీ వర్క్ చేసిన రాయల్ పర్పుల్ బ్లౌజ్ ఆమెకు అద్భుతంగా సెట్ అయ్యాయి. ఇక జుట్టును బన్ లాగా కట్టుకుని, క్లాసిక్ గోల్డ్ జ్యువెలరీతో సింపుల్‌గా, ఎంతో హుందాగా మెరిసిపోయింది. వైట్ క్రాప్ టాప్‌లో గ్లామర్ ట్రీట్ ఇచ్చిన దిశా పటానీ! నిర్మాతగా సూపర్ సక్సెస్.. యంగ్ టాలెంట్‌కు ప్రోత్సాహం: నటిగానే కాకుండా 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై వెబ్ సిరీస్‌లు, సినిమాలు నిర్మిస్తూ నిహారిక తన టాలెంట్ ప్రూవ్ చేసుకుంటోంది. మొన్న ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే.



శ్రీదేవి కూతురుపై ఎన్నో ఆశలు.. చివరికి ఎందుకిలా జరిగింది?

శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ సినిమాల్లోకి వస్తోందంటే తెలుగు ప్రేక్షకుల్లో ఒకప్పుడు ఎంతో ఆసక్తి కనిపించింది. ముఖ్యంగా టాలీవుడ్‌లో.. ఆమె ఎంట్రీ కోసం చాలామంది ఎదురుచూశారు. దీనికి ప్రధాన కారణం శ్రీదేవికి తెలుగు సినిమాలతో ఉన్న బీభత్సమైన క్రేజ్. ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన శ్రీదేవి, ప్రేక్షకుల మనసుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. ఒకరకంగా అన్ని భాషల కన్నా కూడా శ్రీదేవి సొంత భాష తెలుగులో ఆమె ఎన్నో విజయాలు అందుకుంది. అలాంటి నటి కూతురు తెలుగు సినిమాల్లోకి వస్తే ఆమె కూడా ఇక్కడ మంచి గుర్తింపు తెచ్చుకుంటుందని చాలామంది భావించారు. కానీ ఇప్పటివరకు పరిస్థితులు మాత్రం అనుకున్నట్లుగా లేవు. వైట్ క్రాప్ టాప్‌లో గ్లామర్ ట్రీట్ ఇచ్చిన దిశా పటానీ! జాన్వీ కపూర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమాపై ఆమెకు మాత్రమే కాకుండా తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి అంచనాలు ఉన్నాయి. అయితే సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడంతో ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. అయినప్పటికీ మొదటి సినిమాతోనే ఆమె ప్రయాణాన్ని అంచనా వేయడం సరైంది కాదని.. చాలామంది భావించారు. తర్వాతి సినిమాలతో తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశించారు. ౘాశ్రీంశీ =ఝఙ - మండే రోజు రామాయణం మంటలు ౘాఙజవతీఅంవఎవత్ కానీ ఆ తర్వాత కూడా జాన్వీకి అనుకున్న స్థాయిలో విజయం, ప్రశంసలు దక్కలేదు. రామ్ చరణ్‌తో వచ్చిన పెద్ది సినిమా.. ఆమెకు ప్రశంసలు కన్నా ఎక్కువ విమర్శలు తెచ్చి పెట్టింది. అసలు శ్రీదేవి కూతురు ఇలాంటి సినిమాలు ఎందుకు ఒప్పుకుంటుంది అని ఎంతోమంది అసహనం వ్యక్తం చేశారు. అయినా కూడా సరేలే రామ్ చరణ్ సినిమా కాబట్టి ఒప్పుకోనుంటుంది.. తర్వాత అయినా ఈ అమ్మడు ప్రూవ్ చేసుకుంటుందేమో అని ఎవరో ఛాన్స్ ఇవ్వడానికి కూడా సిద్ధ పడ్డారు తెలుగు ప్రేక్షకులు. ౘాశ్రీంశీ =ఝఙ - వాళ్లు 1% మాత్రమే... సినిమాను ఏం చేయలేరు! కానీ ఇటీవల కాఫీ విత్ కరణ్ కార్యక్రమంలో దక్షిణాది దర్శకుల గురించి జాన్వీ చేసిన వ్యాఖ్యలు మొత్తం సీన్ రివర్స్ చేసాయి. సౌత్ దర్శకులపై డైరెక్ట్గా కామెంట్ చేయడంతో.. తెలుగు ప్రేక్షకుల్లో కొంత అసంతృప్తి వ్యక్తమైంది. శ్రీదేవి కూతురిగా ఆమెకు ఇంతకాలం ప్రత్యేకమైన అభిమానం చూపించినవారిలో కూడా కొందరు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి క్రమంలో జాన్వీ కపూర్ కి అవకాశాలు ఇవ్వాలంటే తప్పకుండా తెలుగు దర్శకులు ఆలోచిస్తారు. మరి ఇలాంటి తరుణంలో జాన్వీకపూర్ తెలుగులో ఎలా ప్రూవ్ చేసుకోగలుగుతుంది అనేది ఎంతోమందిలో ఉన్న ప్రశ్న. శ్రీదేవి కూతురు ఇక్కడ కూడా శ్రీదేవి అంత హీరోయిన్ అవుతుంది అనుకున్న వాళ్లు అందరూ.. టాలీవుడ్ లో ప్రూవ్ చేసుకోకుండానే ఎందుకు ఈమె కెరియర్ ఇలా అయిపోయింది అని నిరాశ పడుతున్నారు.



ఇరుముడి' కావేరి పెళ్లి పీటలు ఎక్కనుందా? 'ఇరుముడి'

ఇరుముడి కావేరి పెళ్లి పీటలు ఎక్కనుందా? రవితేజ హీరోగా నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఆ సినిమాలో కావేరి పాత్రలో నటించిన హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ కి మంచి గుర్తింపు లభించింది. అంతకు ముందు టాలీవుడ్‌లో రెండు మూడు సినిమాలు చేసినప్పటికీ రాని గుర్తింపు ఇరుముడి సినిమాతో దక్కింది. రవితేజకు సరి జోడీగా, పదేళ్ల పాపకు తల్లి పాత్రలో ప్రియా భవానీ శంకర్ లుక్స్‌తోనూ మెప్పించింది. సాధారణంగా హీరోయిన్స్ గ్లామర్ పాత్రలు చేస్తేనే, స్కిన్ షో చేస్తేనే గుర్తింపు దక్కించుకుంటారని, కమర్షియల్ రోల్స్ లో నటిస్తేనే ప్రేక్షకుల ఆధరణ దక్కించుకుంటారని అంటారు. కానీ ప్రియా భవానీ శంకర్ మాత్రం కావేరి పాత్రతోనూ మెప్పించింది. టాలీవుడ్‌లో ప్రియా భవానీకి మరిన్ని మంచి సినిమాల్లో ఆఫర్లు వస్తాయని అంతా భావించారు. ౘాశ్రీంశీ =ఝఙ - వైట్ క్రాప్ టాప్‌లో గ్లామర్ ట్రీట్ ఇచ్చిన దిశా పటానీ! టాలీవుడ్‌లో ఇరుముడి సినిమాతో ఎంట్రీ.... తమిళ్ లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది. ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది.

'ఇంకా ఏం అనుకోలేదు' మూవీ..

<u>మెస్మరైజ్ చేస్తున్న ఫస్ట్ సింగిల్!</u>



'ఇంకా ఏం అనుకోలేదు' సినిమా నుంచి 'మేఘాలు సంద్రంలో' ఫస్ట్ సింగిల్ విడుదలైంది. సింజిత్ యెర్రమిల్లి స్వరపరిచిన ఈ పాటను ఆదిత్య ఆర్కే, గోమతి అయ్యర్ ఆలపించారు. అక్షయ్ లగుసాని, కేయూరి జంట కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. ప్రణయ్ వల్లూరిపల్లి, గిరి పెమ్మసాని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్ 11న విడుదల కానుంది.ఇంకా ఏం అనుకోలేదు మూవీ.. మెస్మరైజ్ చేస్తున్న ఫస్ట్ సింగిల్! నేటి తరం ఆలోచనలను కనెక్ట్ అయ్యే సరికొత్త కథలతో సినిమాలు వస్తే ఆడియన్స్ కచ్చితంగా ఎట్రాక్ట్ అవుతారు. అలా యూత్‌ఫుల్ వైబ్‌తో రాబోతున్న చిత్రం 'ఇంకా ఏం అనుకోలేదు'. ఈ ప్రాజెక్ట్ నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి బజ్ క్రియేట్ చేయగా, లేటెస్ట్ గా మేకర్స్ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించి ఫస్ట్ సింగిల్‌ను బయటకు వదిలారు. కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ మెలోడీ సాంగ్ సంగీత ప్రియులను ఎంతగానో అలరిస్తోంది.'మేఘాలు సంద్రంలో' అంటూ సాగే ఈ రొమాంటిక్ ట్రాక్‌కు సింజిత్ యెర్రమిల్లి ఫ్రెష్ ట్యూన్‌తో కంపోజ్ పోశారు. కథానాయకుడు అభి తన మనసులోని ప్రేమ భావాలను వ్యక్తం చేసే తీరును కిట్టు విస్సాప్రగడ క్యాచీ లిరిక్స్‌తో నేటి ట్రెండ్‌కు తగినట్లుగా రాశారు. ఆదిత్య ఆర్కే, గోమతి అయ్యర్ పాడిన విధానం ఈ పాటకు మెయిన్ హైలైట్‌గా నిలిచింది.